నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి
## గుంటూరు, పల్నాడు
శుక్రవారం 20 అక్టోబరు 2023 12 పేజీలు

## పేదలు ఉన్నత స్థితికి చేరాలన్నదే సీఎం లక్ష్యం

- జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి వెల్లడి
- 8,513 మంది లబ్ధిదారుల ఖాతాలోకి నిధులు జమ చేసిన సీఎం



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** వెనుకబడిన తరగతులకు చెందిన రజక , నాయీ బ్రాహ్మణ , టైలర్ వృత్తిదారుల సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్. జగన్ మోహన్ రెడ్డి

మిగతా 2లో

## ఈ చలనా నగదు రూ 37.2 కోట్లు దోచే చేశారు

ఐజి పాలరాజు వెల్లడి

**గుంటూరు క్రైం, మేజర్ న్యూస్:** ఈ చలానా రూపంలో ప్రభుత్వ ఖజానాకి వెళ్లాల్సిన డబ్బులు దారి మళ్ళించారు. తప్పుడు ఖాతా తెరచి ఏకంగా 32.7 కోట్లు కాజేశారు. ఈ విషయాన్ని గుంటూరు రేంజ్ ఐజి జి.పాల రాజు మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఏపీ ఈ చలాన్ కి సంబంధించి కృష్ణ ఆన్లైన్ సర్వీసెస్ వారు ఫ్రాడ్ చెయ్యటం గుర్తించాం. జూన్ 27 న

మిగతా 2లో





చిరుమామిళ్ల వారి రైస్ మిల్లులో సర్వే నిర్వహించిన రెవిన్యూ అధికారులు 3లో



పురుషోత్తమ పట్నం హైస్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం 4లో



కరవు మంటల్లోని రైతుల కష్టాలు చూడండి జగన్: ప్రత్తిపాటి 5లో



చేదోడు నిధులు విడుదల 6లో

# వెకేషనల్ బెంచ్‌కు బదిలీ..!




- చంద్రబాబు బెయిల్ పిటిషన్.. విచారణ
- నా భద్రతపై అనుమానాలు ఉన్నాయి
- ఏసీబీ కోర్టుకు చెప్పిన బాబు

**స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తెదేపా అధినేత** చంద్రబాబు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై విచారణ వెకేషన్ బెంచ్‌కు బదిలీ అయింది. బెయిల్ పిటిషన్‌పై విచారణను వెకేషన్ బెంచ్‌కు బదిలీ చేయాలని చంద్రబాబు తరపు న్యాయవాదులు కోరారు. వాదనల అనంతరం చంద్రబాబు తరపు న్యాయవాదుల అభ్యర్థనకు హైకోర్టు అంగీకరించింది. దీంతో బెయిల్ పిటిషన్‌పై దసరా సెలవుల్లో హైకోర్టు వెకేషన్ బెంచ్ విచారణ చేపట్టనుంది.

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై గురువారం హైకోర్టులో విచారణ జరిగింది. చంద్రబాబు ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కోర్టును ఆయన తరపు న్యాయవాది సిద్ధార్థ లూథ్రా కోరారు. ఈ కేసులో ఇతర నిందితులు బెయిల్‌పై ఉన్నారని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. గడిచిన 40 రోజులుగా దర్యాప్తులో ఎలాంటి పురోగతి లేదని పేర్కొన్నారు. చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కోర్టును కోరారు. చంద్రబాబు ఆరోగ్యంపై తాజా

మిగతా 2లో

సాగర్ జలాలను పొదుపుగా వాడుకోవాలి 5లో

## ఎండిపోతున్న పంటలను కాపాడండి

### ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన విపక్షాలు



**సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్:** సత్తెనపల్లి పట్టణంలోని "జలవనరుల శాఖ" కార్యాలయం ఎదుట మాజీ మంత్రివర్యులు సత్తెనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో గురువారం మిర్చి, ఇతర పంటలకు ప్రతి ఎకరాకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని, రైతుల పట్ల

మిగతా 2లో



# సాగునీటి ప్రాజెక్టులపై జగన్ సీతకన్ను

**గుంటూరు, మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కడప జిల్లాలో సాగునీటి రంగంపై సీతకన్ను వేశారని కడప జిల్లాలో మేజర్, మీడియం, మైనర్ సాగునీటి ప్రాజెక్టుల ద్వారా 9 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందించే అవకాశం ఉన్నప్పటికీ ప్రధాన కాలువలు, ఉపకాలువలు, పంట కాలువలు లేనందున 9వేల ఎకరాలకు కూడా నీరందించలేకపోవడం శోచనీయమని, చిత్తశుద్ధి లేకపోవడం,నిధుల కొరత ప్రధాన కారణమని మాజీ రాజ్యసభ సభ్యులు ఆంధ్రప్రదేశ్ మీడియా కమిటీ చైర్మన్ డా.ఎన్.తులసీ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. జనచైతన్య వేదిక ఆధ్వర్యంలో కడపజిల్లా సమగ్రాభివృద్ధిపై జరిగిన చర్చా వేదికలో జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డా. ఎన్ తులసి రెడ్డి ప్రసంగిస్తూ జగన్ మోహన్ రెడ్డి శంకుస్థాపనల స్పెషలిస్ట్ గా మారారని, కడప ఉక్కు ఫ్యాక్టరీకి రెండుసార్లు శంఖుస్థాపన చేసి ఒక్క రూపాయి కూడా వ్యయం చేయలేదని అన్నారు. కొప్పర్తి పారిశ్రామిక వాడ నిర్వీర్యం అయ్యిందని, పులివెందుల అసాంఘిక శక్తుల అడ్డాగా మారిందని, జగన్ అభివృద్ధి నిరోధకునిగా చరిత్రలో నిలిచిపోతారని విమర్శించారు. ప్రధాన వక్తగా విచ్చేసిన టి.డి.పి పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్. శ్రీనివాసుల రెడ్డి ప్రసంగిస్తూ కడప-పెండ్లిమర్రి-రాయచోటి-బెంగుళూరు నూతన బ్రాడ్ గేజ్ రైలు మార్గాన్ని కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసి 21.3 కిలోమీటర్లు పూర్తి చేసిన తరువాత జగన్ ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వని కారణంగా రైల్వే శాఖ పనులు ఆపేసిందన్నారు. ఇంతటితో ఆగకుండా కడప - బెంగుళూరు రైల్వే ప్రాజెక్టు అవసరం లేదని ముఖ్యమంత్రి జగన్ రైల్వే బోర్డుకు, కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసిన కారణంగా ఆ ప్రాజెక్టు రద్దయిందని తద్వారా జగన్ రాయలసీమ ద్రోహిగా రాయలసీమ ప్రజలలో చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతి నుండి విశాఖకు తరలిస్తే కడప జిల్లాకు రాయలసీమకు తీరని అన్యాయం జరుగుతుందని అన్నారు. కడప జిల్లాలో ఖనిజ సంపద, వృక్ష సంపద సమృద్ధిగా ఉన్నా పారిశ్రామికీకరణ జరగనందున నిరుద్యోగ సమస్య తీవ్రమై వలసలు పెరుగుతున్నాయన్నారు. జనసేన పార్టీ రాష్ట్ర నేత సుంకర శ్రీనివాస్ ప్రసంగిస్తూ కడపజిల్లాలో పాలెగాళ్లు, పెత్తందార్ల పెత్తనంతో పేదలు నలిగిపోతున్నారని, సహజ వనరులు దోపిడీకి గురవుతున్నాయని, చట్టబద్ధ పాలన కరువైందని, ప్రతిపక్ష పార్టీల గొంతు నొక్కుతున్నారని, వ్యవస్థలన్నీ నిర్వీర్యం అవుతున్నాయని అన్నారు. సభకు అధ్యక్షత వహించిన జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ మూడుముక్కలాటతో రాజధాని లేని



రాష్ట్రంగా మారిందన్నారు. ఆంధ్రప్రదేశ్ దక్షిణాది రాష్ట్రాలలో తలసరి ఆదాయంలో అట్టడుగున ఉందని, కడపలో అన్నమయ్య ప్రాజెక్టు వరదలలో కొట్టుకుపోయినా ఇప్పటివరకు పునర్నిర్మాణం చేపట్టలేదన్నారు. రాజోలు జలాశయానికి 2019 నుండి ఒక్కరూపాయి మంజూరు చేయలేదన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థని నిర్వీర్యం చేశారని, విద్వేష రాజకీయాలు పోత్సహిస్తున్నారని వివరించారు. విభజన చట్టం అమలు కోసం కేంద్ర ప్రభుత్వంతోనూ, తెలంగాణ ప్రభుత్వం తోనూ పోరాడలేని నిస్సహాయ స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. అభివృద్ధి ప్రధాన అజెంగా రాబోవు ఎన్నికలలో ఉండేటట్టు జనచైతన్య వేదిక కృషిచేస్తుందన్నారు. ఉమ్మడి జిల్లాలలో ఆయా జిల్లాల సమగ్రాభివృద్ధిపై చర్చాగోష్టులు నిర్వహిస్తామని తెలిపారు. సిపిఐరాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య ప్రసంగిస్తూ పాలకులు వ్యాపారులై ప్రజలు బిచ్చగాళ్ళుగా మారుతున్నారని కడప జిల్లాలో ఉన్న అపార ఖనిజ సంపద, ఎర్ర చందనం అధికార పార్టీ నేతల ధనార్జనకు బలైపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ ప్రసంగిస్తూ ఇడుపులపాయలో ట్రిపుల్ ఐటీలో నిధుల కొరత కారణంగా విద్యా ప్రమాణాలు పడిపోతున్నాయన్నారు. తెలుగు సూర్యుడుగా ప్రసిద్ధి గాంచిన, యోగివేమనను తెలుగు ప్రజలకు పరిచయం చేసిన సి.పి. బ్రౌన్ గ్రంథాలయ అభివృద్ధిని విస్మరించడం శోచనీయమన్నారు ఈ కార్యక్రమంలో లోక్ సత్తా పార్టీ జిల్లా అధ్యక్షులు దేవర శ్రీ కృష్ణ, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ డాక్టర్ బేరిల్ల శ్రీనివాస్, బహుజన సమాజ్ వాదీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి సగిల గుర్రప్ప, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ నేత కె.లింగమూర్తి, జనవిజ్ఞాన వేదిక జాతీయ ఉపాధ్యక్షులు బి. విశ్వనాథ, జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి పి. శంకరయ్య, %ాజు% జిల్లా కార్యదర్శి పి. రమేష్ తదితరులు ప్రసంగించారు.

# పేదలు ఉన్నత స్థితికి చేరాలన్నదే సీఎం లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

ప్రతి ఏడాది పది వేల రూపాయల ఆర్థిక లబ్దిని వారి బ్యాంక్ ఖాతాలకు జమ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్. జగన్ మోహన్ రెడ్డి కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నుండి రాష్ట్ర వ్యాప్తంగా 3,25,020 మంది అర్హులైన రజక , నాయి బ్రాహ్మణ , టైలర్ అన్నదమ్ములు , అక్క చెల్లెమ్మలకు రూ.325.02 కోట్లు ఆర్థిక సాయాన్ని బటన్ నొక్కి లబ్దిదారుల ఖాతాలకు వరుసగా నాలుగో ఏడాది జమ చేసే జగనన్న చేదోడు కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారాన్ని గుంటూరు కలక్టరేట్ లోని వీసీ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి , గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు మద్దాలి గిరిధర్ రావు , రాష్ట్ర కుమ్మరి , శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ మండేపూడి పురుషోత్తం , ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి, కృష్ణ బలిజ, పూసల కార్పొరేషన్ చైర్ పర్సన్ కోలా భవానీ , ఏ.పి టిడ్కో డైరెక్టర్ కానూరి నాగేశ్వరి , విభిన్న ప్రతిభావంతులు సీనియర్ సిటిజన్ సహాయక కార్పొరేషన్ చైర్ పర్సన్ మున్తాజ్ పఠాన్ , నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ సజీల పాల్గొని వీక్షించారు. అనంతరం జిల్లాలోని 8,513 మంది లబ్దిదారులకు రూ.8 కోట్ల 51 లక్షల 30 వేల చెక్కును లబ్దిదారులకు అందించారు. కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి మీడియా వారితో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైయస్. జగన్ మోహన్ రెడ్డి కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు లో జరిగిన జగనన్న చేదోడు కార్యక్రమానంతరం రాష్ట్రంలోని రజక , నాయి బ్రాహ్మణ , టైలర్ వృత్తిదారులకు వరుసగా నాల్గవ ఏడాది పది వేల రూపాయల చొప్పున వారి బ్యాంక్ ఖాతాలకు బటన్ నొక్కి నేరుగా జమ చేయడం జరిగిందన్నారు. ఈ జగనన్న చేదోడు కార్యక్రమం క్రింద నాల్గవ విడతలో జిల్లాలోని 8,513 మంది లబ్దిదారులకు రూ.8 కోట్ల 51 లక్షల 30 వేలు వారి ఖాతాలకు జమ చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు 2021 - 22 నుండి 2023-24 వరకు నాల్గు సంవత్సరాలలో 37 కోట్ల 48 లక్షల 30 వేల రూపాయల ఆర్థిక లబ్ది చేకూర్చడం జరిగిందన్నారు. ప్రభుత్వం అందించిన సహాయాన్ని వారి వృత్తిపరమైన పనిముట్లను మెరుగుపరచుకోవడం , వృత్తి పరంగా అవసరమైన ఇతర అవసరాలకు వినియోగించుకొని ఆర్థికంగా ఉన్నత స్థితికి చేరుకోవాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైయస్. జగన్ మోహన్ రెడ్డి వెనుకబడిన తరగతులకు చెందిన రజక , నాయి బ్రాహ్మణ , టైలర్ వృత్తిదారులకు వరుసగా గత నాలుగు సంవత్సరాలుగా ఏడాదికి పది వేల రూపాయలు ఆర్థిక సాయాన్ని అందించినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు మద్దాలి గిరిధర్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్. జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నారన్నారు. వరుసగా నాల్గవ ఏడాది కూడా జగన్న చేదోడు పథకం క్రింద రజక , నాయి బ్రాహ్మణ , టైలర్ వృత్తిదారులకు పది వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించడం మంచి పరిణామమన్నారు. గతంలో బీసీ లు అంటే వెనుకబడిన తరగతులుగా భావించే వారని , నేడు ముఖ్యమంత్రి బీసీ లను బ్యాక్ బోన్ గా పరిగణించి వారి ఉన్నతికి ఎన్నో పథకాలు అందిస్తున్నారన్నారు. రాష్ట్రంలోని పేదవారిని ఆర్థికంగా పైకి తీసుకురావడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు అనేక పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ ఈడీ దుర్గాబాయి , లబ్దిదారులు పాల్గొన్నారు.

## ఎండిపోతున్న పంటలను కాపాడండి

మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి నశించాలని కోరుతూ.. "జలవనరుల శాఖ" ప్రాంగణంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన, సిపిఐ , జై భీమ్, ఎం ఆర్ పి ఎస్ పార్టీల నాయకులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు,రాష్ట్ర, నియోజకవర్గ రైతు విభాగం నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.తొలుత కన్నా క్యాంపు కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి జల వనరుల శాఖ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన దగ్గర నుంచి రైతులకు ఏదేదో ఇస్తానని కల్లబొల్లి మాటలు చెప్పింది...కేసిఆర్ ఎడమకాలువతో ఆ ప్రాంత ప్రజలకు న్యాయం చేస్తుంటే, ఇక్కడ అంబటి రాంబాబు జలవనరుల శాఖ మంత్రిగా ఉండి అందులో వాటా ఏంది, వ్యవహారం ఏందీ అని కనీసం మాట్లాడలేని అసమర్థ పరిస్థితిలో ఉన్నారని నాయకులు ఎద్దేవా చేశారు. ప్రజలంతా పత్తి, మిర్చి, మాగాడి వేసి నీటితో ఇబ్బందులు పడుతుంటే, అంబటి రాంబాబు కాన్వాయ్ వేసుకొని తిరగడంతో సరిపోతుందన్నారు. ప్రజల కష్టాల గురించి ఏమాత్రం ఆలోచించకుండా దుర్మార్గంగా పాలన కొనసాగిస్తున్నారని దుయ్యబట్టారు. జగన్మోహన్ రెడ్డి కూడా ఆలోచించాలి...కేసులున్నాయని భయంతో వాళ్లు నీళ్లు తీసుకెళ్తున్నా ఏమీ చేయలేని అసమర్థుడుగా చూస్తూ ఉన్నారని ఆరోపించారు. ఇటువంటి అసమర్థ ముఖ్యమంత్రి రాష్ట్రంలో కొనసాగటానికి వీలులేదని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కన్నా లక్ష్మీనారాయణ తో పాటు జనసేన నియోజకవర్గం బొర్ర వెంకట అప్పారావు, జై భీమ్ జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ విజయకుమార్, సిపిఐ నియోజకవర్గ కన్వీనర్ నరిసేటి వేణుగోపాల్, టిడిపి మండల పార్టీ కన్వీనర్లు ఆళ్ల అమరేశ్వరరావు, పల్లపాటి పెద్దిరాజు, సత్యనారాయణ, నాయకులు కోమటినేని శ్రీనివాసరావు, పూజల చిన్న వెంకట కోటయ్య, రావిపాటి నానయ్య, భీమినేని వందనా దేవి, గొర్రెపాటి సుశీల, వక్కంటి అజయ్, నర్రా బాబూరావు, కొమ్మిశెట్టి వెంకట సాంబశివరావు, అంచుల నరసింహారావు, పీల సాంబశివరావు, అంకాల ప్రభుదాసు, మక్కపాటి రామచంద్రరావు, జాన్ బాబు, ముత్తినేని నరేంద్ర, చిన్న బోయిన రాఘవ యాదవ్ పాల్గొన్నారు.

## వెకేషన్ బెంచ్‌కు బదిలీ

మొదటిపేజీ తరువాయి

పరిస్థితి తెలుసుకునేందుకు మధ్యాహ్నం వరకు సమయం ఇవ్వాలని కోర్టును ఏఏజీ కోరారు. మధ్యాహ్నం మరోసారి వాదనలు విన్న ధర్మాసనం.. విచారణను వెకేషన్ బెంచ్‌కు బదిలీ చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిపై హైకోర్టులో ఐఏ పిటిషన్ దాఖలైంది. ఐఏ పిటిషన్‌పైనా విచారణను వెకేషన్ బెంచ్ చేపడుతుందని జడ్జి తెలిపారు. వెంటనే చంద్రబాబు ఆరోగ్య నివేదికను వెకేషన్ బెంచ్‌కు ఇవ్వాలని రాజమహేంద్రవరం జైలు అధికారులను న్యాయస్థానం ఆదేశించింది.

**నా భద్రతపై అనుమానాలున్నాయ్:** స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్టైన తెదేపా అధినేత చంద్రబాబు జ్యుడీషియల్ రిమాండ్‌ను ఏసీబీ కోర్టు పొడిగించింది. గతంలో విధించిన రిమాండ్ నేటితో ముగియడంతో జైలు అధికారులు చంద్రబాబును వర్చువల్‌గా కోర్టు జడ్జి ఎదుట హాజరుపరిచారు. అనంతరం రిమాండ్‌ను నవంబర్ 1 వరకు పొడిగిస్తున్నట్లు న్యాయస్థానం వెల్లడించింది. జైలులో తన భద్రత విషయంలో అనుమానాలున్నాయని చంద్రబాబు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అనుమానాలుంటే రాత పూర్వకంగా ఇవ్వాలని ఆయనకు జడ్జి సూచించారు. చంద్రబాబు రాసే లేఖను తనకు అందివ్వాలని జైలు అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా చంద్రబాబు ఆరోగ్యంపై జడ్జి ఆరా తీశారు. ఆయన మెడికల్ రిపోర్టులను అందివ్వాలని ఆదేశించారు.

## ఈ చలనా నగదు రూ 37.2 కోట్లు దోచే చేశారు

మొదటిపేజీ తరువాయి

డేటా ఎవోల్వింగ్ సొల్యూషన్స్ ఒక కొత్త సాఫ్ట్ వేర్ నీ రూపొందించారు. 2018 లో ఈ చలాన్ కి సంబంధించి ఓపెన్ టెండర్ కి గవర్నమెంట్ పిలిచింది. రూ 2 కోట్ల రూపాయలు తో టెండర్ నీ కోట్ చేసాము.డేటా ఎవోల్వింగ్ సొల్యూషన్స్ కోటి తొంభై ఆరు లక్షల రూపాయలతో కోట్ చేశారు, ఒక్క రూపాయితో కృష్ణ సొల్యూషన్స్ వాళ్ళు కోట్ చేశారు. తదనంతరం గవర్నమెంట్ కృష్ణ సొల్యూషన్స్ కీ టెండర్ కేటాయించింది. మొట్టమొదటి సారిగా మే నెలలో తిరుపతి లో కృష్ణ సొల్యూషన్స్ వారు ఈ స్కాం నీ చెయ్యటం గుర్తించాం. రేయ్ జర్ పే పేరు మీద మారు బ్యాంక్ అకౌంట్ నీ రూపొందించి 2018 నుంచి ఆ బ్యాంక్ అకౌంట్ ను వాడుకలోకి తీసుకొని వచ్చి అప్పటినుండి 100 కోట్లకు గాను 62.8 కోట్లను మాత్రమే గవర్నమెంట్ కి లెక్కలు చూపించి దాదాపు 37.2 కోట్లను తారుమారు చేశారు. బినామీ పేర్లతో మొత్తం డబ్బులను ఆస్తుల రూపంలో కొనుగోలు చేశాడు. కొమ్మిరెడ్డి అవినాష్ అనే అనుమానితుడి నుంచి ఆస్తులను అటాచ్ చెయ్యటం జరిగిందని ఐ జి వివరించారు. సమావేశంలో నార్త్ డిఎస్పి రాంబాబు, సిఐలు కోటేశ్వరరావు, శివప్రసాద్ రాంబాబు పాల్గొన్నారు.

## మాస్టర్ ప్లాన్ ప్రకారమే తెనాలి రోడ్డు విస్తరణ

**తెనాలి రోడ్డు విస్తరణ కు ప్రతి ఒక్కరూ సహకరించాలి.**

**బాధితులకు అన్ని విధాలా న్యాయం చేస్తాం.**

**ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణా రెడ్డి**

**మంగళగిరి, మేజర్ న్యూస్:** గత 2006లో ఉడా రూపొందించిన మాస్టర్ ప్లాన్ ప్రకారమే తెనాలి రోడ్డు విస్తరణ చేపట్టడం జరుగుతుందని, ఇందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి కోరారు. బుధవారం ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు తో పాటు నగరపాలక సంస్థ అధికారులతో కలిసి తెనాలి రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ...నగరంలోని రాజీవ్ సెంటర్ నుంచి గౌతమ బుద్ధా రోడ్డు వరకూ సుమారు అర కిలో మీటరు పొడవు ఉన్న తెనాలి రోడ్డు రద్దీ పెరిగిన నేపథ్యంలో విస్తరించాలని గత కొన్ని నెలల క్రితం ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. అయితే తెనాలి రోడ్డులో చేనేత వస్త్రాలను విక్రయించే వ్యాపారులు షాపులు నిర్వహించకోవడంతో పాటు వస్త్ర కొనుగోలుకు వచ్చే కొనుగోలు దారులు తమ ద్విచక్ర వాహనాలు సైతం పార్కింగ్ చేసుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు.ఇక ఈ మార్గం ఆటోలు, స్కూల్ బస్సులతో రద్దీగా మారిందన్నారు. చేనేత వస్త్ర విక్రయదారులకు ప్రత్యామ్నాయం చూపించాలని చేనేత సూర్యుడు ప్రగడ కోటయ్య దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పేరుతో పాత బస్టాండ్ సెంటర్ లో చేనేత బజార్ ను నిర్మించడం జరిగిందని, ఇప్పటికే 95% పైగా నిర్మాణ పనులు పూర్తయ్యాయని రానున్న పది పదిహేను రోజుల్లో ప్రారంభించుకోవడం జరుగుతుందన్నారు.

## నీలి జెండా రాజ్య స్థాపనకు కదలి రండి..



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్:** ఆర్థిక, సామాజిక, రాజకీయ దోపిడికి గురవుతున్న ఓ ఆంధ్రుడా.. నీలి జెండా రాజ్యస్థాపన కోసం కదిలిరండని జై భీమ్ భారత్ పార్టీ(జేబీపీ) పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం రాత్రి రెండో విడత అబ్బూరు గ్రామ పర్యటనలో ఆయన మాట్లాడారు. మాది కుల మత, వర్గ, ఆధిపత్య పార్టీ కాదని సమ సమాజ స్థాపన కోరుకునే మానవతా పార్టీలని చెప్పారు. అనంతరం పార్టీ విధి విధానాలు, మేనిఫెస్టో ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు మాతంగి సుధాకర్ రావు, నాయకులు జడ కమల్ కుమార్, దాసరి వెంకటేశ్వర్లు, మాలపాటి దేవరాజ్, బి. రత్నరాజు తదితరులున్నారు.

## బెజగం రవి కుమార్..విజయదశమి పురస్కారం



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్:** సాహితి కళాసేవా సమితి సాంస్కృతిక సేవా సంస్థ కరీం నగర్ వారిచే హైదరా బాదులోని అబిడ్స్ లోని బొగ్గుల కుంట సంజీవయ్య భవనంలో జరిగిన కార్యక్ర మంలో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలోని రంగస్థలం, కళలు, మిమిక్రీ, సమాజ సేవ, ఉపాధ్యాయ మొదలగు రంగాలలో ప్రావీణ్యం గడించిన దాదాపు 100 మందికి ఈ విజయ దశమి పురస్కారాలు ప్రధానం చేశారు. ఈ విజయదశమి పురస్కార కార్యక్రమునకు దైవజ్ఞ శర్మ (సరస్వతి ఉపాసకులు ), బహదూర్ లింగారెడ్డి (గౌరవ అధ్యక్షులు ) , గిడుగు లక్ష్మి కాంతి (గిడుగు రామ మూర్తి ఫౌండర్), చేబ్రోలు శశిబాల (రచయిత్రి ) కళా సమితి అధ్యక్షురాలు స్వప్నకిశోర్ పురస్కారములను ప్రధానం చేశారు. పురస్కార కర్తలకు ప్రశంసా ప్రత్రము, జ్ఞాపిక, దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమునకు బెజగం రవి కుమార్ అనివార్య కారణాల వల్ల హాజరు కాలేని కారణంగా ఆయన ఈ పురస్కారమును ఉపాధ్యాయుడు అక్కపల్లి యాదగిరి స్వీకరించి, రవికుమార్ కు అందచేశారు. ఈ సందర్భముగా రవికుమార్ ని సత్తెనపల్లి లోని వివిధ కళా సంస్థల అధినేతలు, కార్యదర్శులు, అభినందించారు.

## ప్రభుదాస్ పై పోలీసుల అక్రమ కేసులు హేయం.




**సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్:** మండలంలోని దూళిపాళ్ళ గ్రామానికి చెందిన బొలమాల ప్రభుదాస్ పై పోలీసులు అక్రమ కేసు బనాయించడంపై తెలుగుదేశం పార్టీ లీగల్ సభ్యులు మండిపడ్డారు. ఈ అంశంపై అనుమోలు జయరాం బత్తుల ఆదినారాయణ ఎస్సి కమిషన్ చే దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేసారు. జనాన్ని ఇబ్బందులు పాలు చేయడం అప్రజాస్వామికం అన్నారు.పార్టీలు మారుతున్నారన్న అక్కసుతో తప్పుడు కేసులు పెట్టడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా పాలక పక్షం ధోరణి మార్చుకోవాలని పల్నాడుజిల్లా తెలుగుదేశం పార్టీ అధికారప్రతినిధి పూజల వెంకటకోటయ్య సూచించారు. గురువారం సత్తెనపల్లి పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ ఏర్పాటుచేసిన సమావేశంలో న్యాయవాదులు దివ్వెల శ్రీనివాసరావు, ఉల్లం శేషగిరిరావు, బొక్క సంగీతరావు, గుంటూరు వసంతరావు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ఆదేశాలతో కారంపూడిలోని చిరుమామిళ్ల వారి రైస్ మిల్లులో సర్వే నిర్వహించిన రెవిన్యూ అధికారులు

- రైస్ మిల్లు స్థలంలో కొంతమేర ప్రభుత్వభూమి ఉన్నట్లు అధికారులు గుర్తించరా..?
- నేడో రేపో ఉన్నతఅధికారులకు నివేదిక సమర్పించాటానికి సిద్ధం అవుతున్న అధికారులు



**కారంపూడి, మేజర్ న్యూస్:** కారంపూడిలోని కరెంట్ ఆఫీస్ పక్కనగల చిరుమామిళ్ల వారి రైస్ మిల్లు స్థలంలో ప్రభుత్వభూమి ఉందని ఈ భూమిని గుర్తించి పేదవర్గాలకు పంచిపెట్టాలని వైసీపీ యువజన నాయకులు చిరుమామిళ్ల. శ్రీకాంత్ జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. అంతేకాకుండా కారంపూడికి చెందిన కొంతమంది దళిత యువకులు చిరుమామిళ్ల వారి రైస్ మిల్లు స్థలం పై కలెక్టర్ ను, పల్నాడు జిల్లా రెవిన్యూ అధికారులను కలిసి మెమో అందించారు. దీనితో కలెక్టర్ విచారణ జరపాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో కారంపూడి తహసీల్దార్ జి. శ్రీనివాస్ యాదవ్ వెంటనే సర్వే జరిపి రిపోర్ట్ ఇవ్వాలని మండల సర్వేయర్ ను ఆదేశించడం జరిగింది. సర్వేయర్ ఖాన్, విఆర్ఓ కృష్ణప్రసాద్ సిబ్బందితో వెళ్లి రైస్ మిల్లు స్థలాన్ని సర్వే చేయడం జరిగింది. సర్వే జరిపినప్పటికి అధికారులు మాత్రం రిపోర్ట్ ను ఉన్నత అధికారులకు పంపించలేదు. చిరుమామిళ్ల వారు కూడా గత యాభై సంవత్సరాల నుండి ఈ స్థలాన్ని అనుభవిస్తున్నట్లు తెలుస్తుంది మరోపక్క మిల్లు వెనుక వైపు చివరిభాగాన కొంత ప్రభుత్వభూమి ఉందా అనే అనుమానం ఫిర్యాదుదారులకు సందేహం వ్యక్తం చేస్తున్నారు. ఏదిఏమైనా కారంపూడిలోని రైస్ మిల్లు వ్యవహారం రోజుకొక మలుపు తిరిగి రోజుకి ఒక ఫిర్యాదుతో ఈ సమస్య అధికారులకు కొంత తలనొప్పిగా మారినట్లు సమాచారం. మరోపక్క రైస్ మిల్లు వెనుకబాగాన కొంతమేర పోరాంబకు స్థలం రైస్ మిల్లు యజమానులు ఆక్రమించుకొని అనుభవిస్తున్నారని అధికారులు నిస్పక్షపాతంగా సర్వే జరపాలని ఫిర్యాదుదారులు కోరుతున్నారు. ఒక వేళ అవసరమైతే మళ్ళీ జిల్లా కలెక్టర్ ను కలిసి జిల్లా సర్వేచేత సర్వే చేయించడానికి వెనకాడబోమని వారు అన్నారు.

## సంతాన లక్ష్మి అమ్మవారిగా చౌడేశ్వరి అమ్మవారు



**రెంటచింతల మేజర్ న్యూస్ :** జగమేలే జగన్మాతకు జేజేలు పలుకుతూ భక్తజనం శరన్నవరాత్రులను భక్తి తో జరుపుకుంటున్నారు.దేవీ నవరాత్రుల్లో ఐదోరోజు గురువారం ఆలయాల్లో అమ్మవార్లు వివిధ అలంకారాల్లో భక్తులకు దర్శనమిచ్చింది.మండల కేంద్రమైన రెంటచింతలలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో వాసవీ మాత, చౌడేశ్వరి ఆలయంలో అమ్మవారు చక్కటి సంతాన సౌభాగ్యాన్ని ప్రసాదించే సంతాన లక్ష్మి అలంకారంలో, శివరామకృష్ణ సాయి మందిరంలో దుర్గామాత భక్తులకు సిరి సంపదలు, అష్టైశ్వర్యాలు అనుగ్రహించే ధనలక్ష్మి అలంకారంలో, పాల్వాయి జంక్షన్ లోని దుర్గగుడిలో దుర్గాదేవి,సత్రశాల ఆలయంలో భ్రమరాంబిక అమ్మవార్లు లలిత త్రిపుర సుందరి అలంకారాల్లో భక్తులకు దర్శనమవ్వగా, ఉదయం ఆయా ఆలయాల్లో మహిళలు, దంపతులతో కుంకుమ పూజలు,చండీ హోమాది క్రతువులు చేశారు.కన్యకా పరమేశ్వరి ఆలయంలో అర్చకులు శ్రీపి సత్యనారాయణశర్మ, శ్రీనివాసశర్మ, చౌడేశ్వరి ఆలయంలో అనిల్ కుమార్ శర్మ ,పూజారి ఓరుగంటి మారుతీ శర్మ ఆధ్వర్యంలో ఉత్సవమూర్తులకు అభిషేక పూజలు జరిగాయి.అనంతరం పట్టు పీతాంబరాలు, సుగంధ భరిత పుష్పాలు, విశేషాభరణాలతో అమ్మవార్లను అలంకరించి పూజలు నిర్వహించారు.సాయంత్రం వేళల్లో జరిగిన బతుకమ్మ పూజల్లో మహిళలు విశేషంగా పాల్గొనడంతో ఆయా ఆలయాల్లో శరన్నవరాత్రి ఉత్సవ శోభ వెల్లివిరిస్తోంది

## లలితాదేవిగా రేణుక అమ్మవారు



**మాచవరం మేజర్ న్యూస్..** దేవి శరన్నవరాత్రిలో భాగంగా గురువారం ఐదో రోజున చెన్నాయపాలెం లోని రేణుక అమ్మవారిని లలితాదేవి అలంకారంలో అమ్మవారిని పూజిస్తారు లలితాదేవి విద్యా స్వరూపిణి , మాంగల్య సౌభాగ్యాన్ని ప్రసాదిస్తుంది సమస్త సుఖాలు ప్రసాదించే శక్తి స్వరూపిణి లలితాదేవి లలితా సహస్రనామాలలోని ఒక్క నామాన్ని స్మరించినా పఠించిన దీర్ఘాయుష్షు వంశాభివృద్ధి అంతేకాదు కోటి జన్మల పాపం నివృత్తి కూడా జరుగుతుందని హయగ్రీవుడు పేర్కొన్నాడు అన్ని అలయ అర్చక శిరోమణి బ్రహ్మశ్రీ జానపాటి సీతారామశర్మ భక్తులకు తెలియజేసారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించికొని తీర్థప్రసాదాలు స్వీకరించారు అభివృద్ధి కమిటీ బండ్ల హనుమంతరావు అమ్మవారి ఆలయంను విద్యుత్ దీపాలతో అలంకరించారు.

## దూదేకుల సింహగర్జన పోస్టర్ ఆవిష్కరణ



**మాచర్ల టౌన్, మేజర్ న్యూస్:** దూదేకుల హక్కుల కోసం చట్టసభల్లో దూదేకుల ప్రాధాన్యత కోసం ఈ నెల 29న గుంటూరులో తలపెట్టిన దూదేకుల సింహగర్జనను జయప్రదం చేయాలని దూదేకుల పల్నాడు జిల్లా అధ్యక్షుడు షేక్ జానిభాషా,నియోజకవర్గ అధ్యక్షుడు సైద్ మస్తాన్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బాదన్ బాయి, పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలో దూదేకుల సింహగర్జన వాల్ పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా జానిభాషా మాట్లాడుతూ ఈనెల 29న గుంటూరు నగరంలోని పొన్నూరు రోడ్ లో గల ఆంధ్ర ముస్లిం కళాశాల గ్రౌండ్లో లో నిర్వహించబడే దూదేకుల సింహగర్జన సభకు దూదేకులు వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని, జనాభా ధామాషా ప్రకారం రాజకీయ పార్టీలు దూదేకుల వారికి చట్టసభల్లో తగిన ప్రాధాన్యతను కల్పించాలని, అధికారంలో భాగస్వామ్యం చేయాలని, అటువంటి రాజకీయ పార్టీలకే పూర్తి మద్దతు ఉంటుందని , ఏ రాజకీయ పార్టీ అయితే విస్మరిస్తుందో ఆ పార్టీని ఓడించడానికి ఎట్టి పరిస్థితుల్లో ఆలోచించబోమని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో దుర్గి మండల అధ్యక్షుడు షేక్ సంషుద్దీన్,న్యూ స్టార్ నాసర్ వలి,పల్నాడు టివి జాని, షేక్ అబ్దుల్ షఫీ, రెంటచింతల మండల అధ్యక్షుడు చాంద్ బాషా, కిరణ్ టైలర్ ,సైదుహుస్సేన్, ,పవన్ టైలర్ సైదావలి, బడేసాహేబ్, సుభాని, రంజాన్, సాంబయ్య,షేక్ సైదా,షేక్ రహీం,మౌలాలి,ఖాశిం,వెల్దుర్తి మండల అధ్యక్షుడు శీను భాషా తదితరులు ఉన్నారు.

## జగనన్న భు హక్కు భూ రక్ష సర్వే ప్రారంభించిన తహసిల్దార్ అప్రపున్నిసా బేగం



**రాజుపాలెం మేజర్ న్యూస్:** రాజుపాలెం రెవెన్యూ పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో బుధవారం జగనన్న భూ హక్కు, భూ రక్ష సర్వే కార్యక్రమంలో భాగంగా మండల తహసిల్దార్ అప్రపున్నీసా బేగం, రాజుపాలెం సర్పంచ్ పులిబండ్ల అశోక్, బ్రాహ్మణపల్లి సర్పంచ్ వెంకటపతి, డిప్యూటీ తాసిల్దార్ నళిని, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేర్ విజయ్ కుమార్, మండల సర్వేర్ శ్రీనివాసరాజు, విలేజ్ సర్వేర్ శేశిరెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు, ఈ సందర్భంగా మండల తాసిల్దార్ అప్రపున్నిసా బేగం మాట్లాడుతూ ఈ భూ సర్వే కి ప్రతి రైతు సహకరించాలని, మీ పక్కన పొలాల రైతులకు వేరే ఊర్లలో ఉంటే వారికి తెలియపరచాలని తెలిపారు, ఒక రైతుకి ఒకే సర్వే నంబరు వచ్చేలా పట్టా ఇస్తారని, మూడు రోవర్స్ తో, సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు, అందరూ సహకరిస్తే త్వరగా పట్టాలిస్తామని తెలిపారు, విఆర్ఓ పుల్లయ్య, సర్వే అధికారులు, రైతులు పాల్గొన్నారు,


## CHANGE OF NAME

LAKSHMI SARANAM (OLD NAME) W/O Venkata Siva Naga Aravind Prasad resident of DNo: 12-94 main road Amaravati 522020 (Near post office) A.P, I have changed my name as **Pulipati. Venkata maha Lakshmi (new name) w/o VENKATA SIVA NAGA ARAVIND PRA SAD**. Here after my name is known as **pulipati. Venkata maha Lakshmi** w/o VENKATA Siva Naga Aravind





## జగనన్న ఆరోగ్య సురక్షకు మండలంలో విశేష స్పందన

**నాదెండ్ల , మేజర్ న్యూస్:** మండలంలోని గొరజవోలు గ్రామంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన ఆరోగ్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరాన్ని ప్రారంభించడానికి ముఖ్యఅతిథిగా నాదెండ్ల ఎంపిపి తలతోటి రాణి హాజరై ప్రారంభించారు. జగనన్న ఆరోగ్య సురక్ష పోస్టర్ లను తల తోటి రాణి, జడ్పిటిసి కాట్రగడ్డ మస్తాన్రావు, అధికారులు,ఎంపిడిఓ జాకీర్ హుస్సేన్ ఆవిష్కరించారు. ఎంఇఓ ఆంజనేయులు వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక , సాయి శ్వేత అధికారులు ప్రజా ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ తల తోటి రాణి మాట్లాడుతూ ప్రజల చెంతకే వైద్య సేవలు అందించాలనే ఉద్దేశం తో, ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యం గా సీఎం జగన్ మోహన్ రెడ్డి ఏర్పాటు చేశారన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజినీ ఆదేశాలతో మండలంలోని ప్రతి గ్రామంలో హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం జడ్పిటిసి సభ్యులు కాట్రగడ్డ మస్తాన్రావుకు అధికారులు స్థానిక పార్టీ నాయకులు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాదెండ్ల జడ్పిటిసి సభ్యులు కాటగడ్డ మస్తాన్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కార్పొరేట్ హాస్పిటలకు దీటుగా ప్రతి పేదవాడు కి కార్పొరేట్ వైద్యం అందాలన్న లక్ష్యంతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టడం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడుదల రజిని నేతృత్వంలో నియోజకవర్గంలో పాటు రాష్ట్రంలోనూ ప్రజలు ప్రశంసలు అభినందనలు తెలియజేస్తున్నారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ వెంకటరెడ్డి, వైద్యాధికారిణి డా.ప్రియాంక, ఎంఇఓ ఆంజనేయులు, మద్దూరి కోటిరెడ్డి, సర్పంచ్ అల్లాడి రవి కుమార్, మంగు ఏడుకొండలు , వైసీపీ నాయకులు కార్యకర్తలు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



**మాచర్ల ,మేజర్ న్యూస్:** మాచర్ల రూరల్ పరిధి అమ్మాని జమ్మలమడక గ్రామం ప్రాథమిక పాఠశాల నందు గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది.

## జగనన్న ఆరోగ్య సురక్ష

కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ బూడిద శ్రీనివాసరావు, ఎంపీడీవో సరోజినీ దేవి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. మెడికల్ క్యాంప్ ను సందర్శించి ప్రతి ఒక్క పేద ప్రజలకు వైద్య ఆరోగ్య సేవలు అందించాలని వైద్యులకు ఆదేశాలు జారీ చేశారు. అంగన్వాడీ టీచర్లు ఏర్పాటు చేసిన పౌష్టికాహారం (న్యూట్రిషన్) స్టాల్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడక గ్రామ సర్పంచ్ ముక్క గురవమ్మ లింగపురం సర్పంచ్ వెంకయ్య, ఈవోపిఆర్డి కోటేశ్వరరావు , వైద్యులు రేవతి ,ప్రదీప్, వెస్లీ,ప్రత్యేక వైద్య ఆరోగ్య నిపుణులు, పంచాయతీ కార్యదర్శి సుజాత ,గ్రామపెద్దలు పేర్ల మల్లయ్య ,ముక్క గురవయ్య,ముక్క చౌడయ్య ,ఎం.పి.టి.సి పరిమిలా మనీషా, మున్నా రామకృష్ణ,సచివాలయం సిబ్బంది ఏఎన్ఎంలు,ఆశావర్కర్లు,వాలేంటర్స్, తదితరులు పాల్గొన్నారు.

## బాబు కోసం మేము... తెలుగు యువత ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

**సత్తెనపల్లి మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ పార్టీ పిలుపు మేరకు అధినేతకు సంఘీభావంగా సత్తెనపల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ కోడెల శివరామ్ గారి ఆదేశాల మేరకు రాష్ట్ర తెలుగు యువత పిలుపు తో చేపట్టిన “బాబు కోసం మేము భారీ ర్యాలీ “ లి కార్యక్రమం లో భాగంగా నరసరావుపేట ఎన్జీవో కాలనీ ఎన్టీఆర్ విగ్రహం దగ్గర నుండి టీడీపీ పార్లమెంట్ ఆఫీస్ వరకు పాదయాత్ర ఉదయం 9గంటలకు ప్రారంభించడం జరుగుతుందని పల్నాడు జిల్లా తెలుగు యువత ఉపాద్యక్షులు కొలుముల సైదా తెలియజేసారు. ఈ కార్యక్రమనికి పట్టణ మరియు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు,గ్రామ ఐటీడీపి,తెలుగు మహిళా, తెలుగు యువత, తెలుగు విద్యార్థి సభ్యులు, కార్యకర్తలు, పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోడెల కార్యాలయం నుండి తెలియజేశారు.




## పురుషోత్తమ పట్నం హైస్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం





**చిలకలూరిపేట, మేజర్ న్యూస్:** పట్టణంలోని పురుషోత్తమపట్నం ఎస్.పి.టి.ఆర్.కె.ఎం. హైస్కూల్ ప్రాంగణంలో గురువారం ఆ పాఠశాలలో చదివిన 2005 - 06 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం జరిగింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పూర్వ విద్యార్థులు ఒకరినొకరు కలుసుకుని ఆత్మీయత పంచుకున్నారు. అలనాటి జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. ఇందులో భాగంగా అప్పటి ఉపాధ్యాయులు చుక్కా విన్సెంట్ పాల్, మోజెస్, ఆనందరావు, వెంకటేశ్వరావు మాస్టర్లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఎంచుకున్న రంగంలో అద్భుతాలు సృష్టించి సమాజానికి ఉపయోగపడాలన్నారు. మీ కీర్తి ప్రతిష్టలు మీకు మాత్రమే కాకుండా మీరు చదివిన పాఠశాలకు, విద్య నేర్పిన ఉపాధ్యాయులకు కూడా గుర్తింపు తెస్తాయన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులలో కొందరు విడుదలమణికంఠ మాట్లాడుతూ అప్పట్లో జరిగిన సంఘటనలు గుర్తుతెచ్చుకు నా మన్నారు. బాల్యంలో ఇదే పాఠశాలలో ఎన్నో అనుభూతులు ఆడుకున్న ఆటలు మాస్టర్ మాతో చెప్పిన మాటలు గుర్తుకొస్తున్నాయి అన్నాడు చిలకలూరిపేటలో పుట్టి పెరిగి ఈ పాఠశాలలో చదువుకొని నేడు కొందరు అనేక ప్రాంతాల్లో వారి వారి వృత్తుల్లో ఉద్యోగాల్లో ఉన్నారని ఆయన తెలిపారు.ఇక్కడ పుట్టిఆనందుకు ఎంతో ఆనందంగా ఉందని పాత మిత్రులతో కలుసుకోవటం ఇంకా ఇంకా ఆనందంగా ఉందని తెలిపారు. అనంతరం గురువులకు పూలమాలవేసి విద్యార్థులు సత్కరించారు ,గురువుల ఆశీస్సులు పొందారు.కార్యక్రమంలో మాడుగుల హైస్కూల్ హెడ్ మాస్టర్ గోవిందు శ్రీనివాసరావు తో పాటు పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## డేటా చౌర్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి



**మేజర్ న్యూస్, గుంటూరు రూరల్:** డేటా చౌర్యం పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని లైఫ్ ఆక్స్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ జి భరత్ కుమార్ రెడ్డి చెప్పారు గురువారం గుంటూరు శివారులోని కళ్ళం హరినాథ్ రెడ్డి రెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగ ఆధ్వర్యంలో విద్యార్థులకు వర్క్ షాప్ ముగింపు కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలు వివరాలు అపరిచిత వ్యక్తులతో పంచుకోరాదన్నారు. ఫోన్లో ఓటిపి పేటీఎం గూగుల్ పే ఫోన్ పే లను అప్డేట్ అప్డేట్ చేసుకోమని వచ్చే మెసేజ్ల విషయంలో అవసరం అన్నారు. ఫోన్ నెంబర్ కు అనుసంధానమైన బ్యాంకు ఖాతాకు సంబంధించిన గోపంగా ఉంచాలన్నారు. కార్యక్రమంలో కళాశాల కళాశాల డైరెక్టర్ ఎం ఉమా శంకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ బి ఎస్ బి రెడ్డి , ఏవో కే నవ్య, కంప్యూటర్ సైన్స్ డిపార్ట్మెంట్ విభాగాధిపతి డాక్టర్ రాజీవ్ జడ్సన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేత



**మాచర్ల టౌన్, మేజర్ న్యూస్:** గురజాల డివిజన్ డివిజనల్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ & మానిటరింగ్ కమిటీ నూతన సభ్యులుగా నియమితులైన మెట్టు గోవిందరెడ్డి, గాదే కిరీటి రెడ్డి, రాయనూతల సురేష్ (మాచర్ల), దేగల సైదారాజు (రెంటచింతల), కొమ్ము వెంకటేశ్వర్లు(బొంగురు) (శిరిగిరిపాడు) వీరికి నియామక పత్రాలను ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అభివృద్ధి మండలి చైర్మన్, పల్నాడు జిల్లా వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు, మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పట్టణంలోని పార్టీ కార్యాలయంలో గురువారం అందజేశారు. మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన్న ఏసోబు, వార్డ్ కౌన్సిలర్ మంద సంతోష్ తదితర పార్టీ నాయకులు ఉన్నారు.

## పూజ కార్యక్రమాలకు జ్ఞానేశ్వర ఫౌండేషన్ వితరణ



**యడ్లపాడు, మేజర్ న్యూస్:** మండలంలోని ఉప్పరపాలెం గ్రామంలో నిర్వహించే దేవి శరన్నవరాత్రుల పూజ కార్యక్రమాలకు జ్ఞానేశ్వర ఫౌండేషన్ వితరణ చాటుకుంది. సంస్థ చైర్మన్ షేక్ జాన్ సైదా గురువారం 10 వేలు రూపాయల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలకు జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఆర్థిక సాయం చేస్తుందన్నారు. వీటితో పాటు విద్య, ఆరోగ్యం కోసం ఇతోధికంగా సాయం చేస్తున్నట్టు తెలిపారు. నియోజకవర్గంలో భక్తిశ్రద్ధలతో పలు దేవాలయాల్లో పూజా కార్యక్రమాలు అత్యద్భుతంగా నిర్వహిస్తున్నారు అన్నారు. పట్టణంలోని ప్రతి వార్డులోనూ అమ్మవారు విగ్రహాలు ఏర్పాటు చేసుకొని దసరా ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. అదేవిధంగా నాదెండ్ల మండలం, ఎడ్లపాడు మండలం, చిలకలూరిపేట రూరల్ మండలాల్లోనూ పలు దేవాలయాల్లో పూజలు చేస్తూ అన్నారు.అమ్మవారికి చిలకలూరిపేట నియోజకవర్గంలో ఇంత పెద్ద ఎత్తున పూజలు నిర్వహించటం నేను మొదటిసారి చూస్తున్నాను ఈ సందర్భంగా అమ్మవారిని చిలకలూరిపేట ప్రజలకు ఆరోగ్యాన్ని ఐశ్వర్యాన్ని అందజేయా లనీ కోరుకున్నాను అన్నారు.కార్యక్రమంలో పోతవరం గ్రామ సర్పంచ్ షేక్ అబ్దుల్ భాష, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన జ్ఞానేశ్వర ఫౌండేషన్ జాన్ సైదా...



**చిలకలూరిపేట రూరల్, మేజర్ న్యూస్:** మండలంలోని కమ్మవారిపాలెం గ్రామంలో గురువారం జరిగిన నలమాల సుబ్బారావు సోదరుడు సురేష్ కుమార్ వివాహానికి జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్ సైదా హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. దళిత బహుజనులకు జ్ఞానేశ్వర ఫౌండేషన్ అండగా ఉంటుందని ఈ సందర్భంగా జాన్ సైదా అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు ఈ కార్యక్రమంలో 15 వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు,పోతవరం సర్పంచ్ షేక్ అబ్దుల్ భాష, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి విడుదల రజిని పసుమర్రు గ్రామంలో వైన్ షాప్ పెట్టి మహిళల జీవితాలతో ఆటలాడుకుంటుంది



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్:** నేను రాష్ట్ర మంత్రిగామంత్రిగా చంద్రబాబు నాయుడు హయాంలో పసుమర్తి గ్రామ అభివృద్ధికి ఎనలేని కృషి చేశాను. ఇక్కడ అవినీతి మంత్రికి దమ్ము ధైర్యం ఉంటే పసుమర్రు గ్రామంలోని రెండు లిఫ్టులను బాగు చేయించి రైతులకు నీళ్లు ఇవ్వమని చెప్పండి . ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి నాకన్నా సన్నిహితులు ఎవరు లేరు అన్నట్లుగా ప్రతిరోజు వెళ్లి ముఖ్యమంత్రితో ఫోటోలు తీసుకొని సోషల్ మీడియాలో పెడుతున్నప్పుడు ఈ గ్రామ అభివృద్ధి కోసం ఈ గ్రామానికి చెందిన లిఫ్టులను బాగు చేయడం కోసం ముఖ్యమంత్రిని ఎందుకు అడగరు...?? అవినీతి మంత్రికి అవినీతి తప్ప బార్ షాపుల్లో దోచుకోవడం, రేషన్ బియ్యం లో అక్రమాలకు పాల్పడడం, సిటీ కేబుల్ లో డబ్బులు దోచుకోవడం ఇసుక మైనింగ్ కార్యకలాపాలలో అక్రమాలకు పాల్పడి విచ్చలవిడిగా అవినీతి చేస్తూ కోట్లాది రూపాయలు గడించడం తప్ప ఈమెకు అభివృద్ధి చేయడం రాదు అన్నారు..

## ప్రతి ఒక్కరికీ వైద్య సేవలు చేరువ చేస్తున్న సీఎం



**రెంటచింతల మేజర్ న్యూస్:** జగనన్న సురక్షా కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని ఎంపీపీ దాసరి చౌడేశ్వరి అన్నారు. మండల కేంద్రమైన రెంటచింతల లోని గవర్నమెంట్ హాస్పిటల్ లో డాక్టర్ నర్రా కృష్ణారెడ్డి, తోటి డాక్టర్లు మరియు సిబ్బందిని ఎంపీపీ దాసరి చౌడేశ్వరి ఘనంగా సత్కరించారు, ఈ సందర్భంగా చౌడేశ్వరి మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ఆశయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని జయప్రదం చేయడంలో హాస్పిటల్ డాక్టర్స్ మరియు సిబ్బంది చాలా కృషి చేశారు, మండలంలో జరిగిన సురక్ష కార్యక్రమాలు ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందిస్తూ వారు చేస్తున్న సేవలు వెలకట్టలేనివి అన్నారు. ఆశ వర్కర్లు హాస్పిటల్ సిబ్బంది మరియు పాల్గొన్నారు.

# కరవు మంటల్లోని రైతుల కష్టాలు చూడండి జగన్: ప్రత్తిపాటి

### ఆరుతడి పంటల రక్షణకు తక్షణం నీటి విడుదల చేయాలి

### తూబాడులో 'బాబుతో నేను' కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్తిపాటి





**నాదెండ్ల ,మేజర్ న్యూస్:** కరవు మంటల్లోని రైతుల కష్టాలను ఇప్పటికైనా సీఎం జగన్ చూడాలని.. ఆరుతడి పంటల రక్షణకు సాగర్ నీటి విడుదలను కొనసాగించాలని మాజీమంత్రి, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు డిమాండ్ చేశారు. నీటితడులు అందక పంటలు ఎండిపోయి దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్న రైతుల ఘోష వైకాపా సర్కారుకు వినబడట్లేదా? అని ప్రశ్నించారు. వ్యవసాయ రంగం, సాగు పరిస్థితులపై కనీసం శ్రద్ధపెట్టని జగన్ ప్రభుత్వం లక్షలాదిమంది అన్నదాతల్ని కన్నీటి సంద్రంలో ముంచేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రోజు ఆరుతడి పంటలకు కనీసం నీటిని విడుదల చేయకుండా నిలువునా ఎండబెట్టిన పాపం ఎవరిదో ముఖ్యమంత్రి జగన్, స్థానిక మంత్రి అంబటి రాంబాబు సమాధానం చెప్పాలని ప్రత్తిపాటి డిమాండ్ చేశారు. నాదెండ్ల మండలం తూబాడులో బాబుతో నేను కార్యక్రమం నిర్వహించారు. తెదేపా శ్రేణులతో కలిసి ప్రత్తిపాటి స్థానిక యువత, మహిళలకు వైకాపా ప్రభుత్వ దుర్మార్గాలపై అవగాహన కల్పించి కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం జరిగిన ప్రజావేదిక రచ్చబండ కార్యక్రమంలో ప్రత్తిపాటి మాట్లాడారు. ఈ ఏడాది వర్షాలు సరిగా లేనందున వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలే సాగు చేయాలని సెప్టెంబరు 7న గుంటూరులో జరిగిన సాగునీటి సలహా మండలి, వ్యవసాయ సలహామండలి సమావేశంలో చెప్పిన మంత్రి అంబటి ఇప్పుడు ఎండుతున్న పంటలపై ఎందుకు నోరు మెదపడం లేదో చెప్పాలని, మానవతాదృక్పథంతో అయినా నీటిని ఎందుకు రప్పించలేక పోతున్నారని ఆయన మండిపడ్డారు. ఎండిపోతున్న పంటలను కన్నెత్తి చూసిన పాపాన పోవడం లేదన్నారు. నిజానికి ఆరుతడి పంటలకు నీరు ఇస్తామని చెప్పడంతో అధికసంఖ్యలో రైతులు మిర్చి సాగు చేశారు. ఇప్పుడు చూస్తే... పొలాలకు నీరందే పరిస్థితి లేక అన్నదాతలు ఆక్రోశిస్తుంటే.. పాలకులేమో నీరో చక్రవర్తిలా పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. రాష్ట్రానికి ఇదేం కర్మో అర్థం కావడం లేదని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. నాగార్జునసాగర్ కుడికాల్వ కింద రైతుల అవసరాల్ని దృష్టిలో పెట్టుకుని అత్యవసరంగా నీళ్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కృష్ణా బోర్డుతో చర్చించి అయినా సరే ఆరుతడి పంటల్ని కాపాడేందుకు నీటి విడుదలను కొనసాగించాలని ప్రత్తిపాటి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు ,నాదెండ్ల మండలం అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ ,చిలకలూరిపేట రూరల్ మండలం అధ్యక్షులు జువ్వాజి మదన్ , గ్రామ అధ్యక్షులు షేక్ ఖాజా వలి పలువురు గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సూపర్ హిట్ అయిన జగనన్న ఆరోగ్య సురక్ష

- 5712 ఉచిత స్పెషలిస్ట్ వైద్య సేవలు
- జగనన్నతో పేదల కళ్ళల్లో ఆరోగ్య కాంతులు

**మాచవరం మేజర్ న్యూస్:** మాచవరం మండలంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం సూపర్ హిట్ అయిందని వైసీపీ మండల కన్వీనర్ చౌదరి సింగరయ్య అన్నారు. జడ్పీటిసి జై శివా యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి పేదవాడికి ఆరోగ్య సేవలు అందించాలని ఉద్దేశంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఎంపీపీ దారం. అంబులమ్మ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మండలంలో 5712 మందికి వైద్య సేవలు, 416 మందికి పరీక్షలు, 1423 మందికి కంటి పరీక్షలు, 1558 మందికి స్పెషలిస్ట్ డాక్టర్ ప్రత్యేక వైద్య సేవలు, వీరుల 137 మందిని మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రులకు రిఫర్ చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఎంపీడీవో యు.బి వరప్రసాద్ మాట్లాడుతూ పంచాయతీ రాజ్, సచివాలయ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, అంగనవాడి, వైయస్సార్ కాంతి పదం రెవెన్యూ వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో మాచవరం మండలంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం విజయవంతంగా జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన ప్రభుత్వ వైద్యులను, అధికారులను మండల పరిషత్ సమావేశ మందిరంలో సన్మానం చేయడం జరిగిందని ఆయన అన్నారు. వైస్ ఎంపీపీలు చింతపల్లి నన్నే, చల్లగుండ్ల లక్ష్మయ్య



స్వామి, పిడుగురాళ్ల మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ వంకాల రమేష్, ఈ ఓ ఆర్ డి డి. వెంగళరావు, మండల కో ఆప్షన్ మెంబర్ ఎస్కే మహమ్మద్ జానీ, ప్రభుత్వ వైద్యులు డాక్టర్ ఎస్ .ఎస్. చక్రవర్తి, డాక్టర్ ఎస్ ప్రసాద్, డాక్టర్ అన్వేష్, డిప్యూటీ తాసిల్దార్ పాల్గొన్నారు.

# సాగర్ జలాలను పొదుపుగా వాడుకోవాలి





**చిలకలూరిపేట, మేజర్ న్యూస్:** గుంటూరు, ప్రకాశం, పల్నాడు జిల్లాలకు విడుదలైన సాగర్ జలాలను పొదుపుగా వాడుకోవాలని నాగార్జున సాగర్ కెనాల్ సూపర్నెట్ ఇంజనీర్ అన్నారు. గురువారం చిలకలూరిపేట మంచినీటి చెరువును నింపుతున్న విధానాన్ని పరిశీలించిన అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. సాగర్ రిజర్వేయర్లో సరిపడ నీరు ఉందన్నారు. అయినా పొదుపుగా వాడుకుని రానున్న రోజుల్లో నీటి ఎద్దడి నుండి మనల్ని మనం కాపాడుకోవాలని అధికారులకి సూచనలు తెలియజేశారు. జనవరి వరకు ఈ సాగర్ జలాలను జాగ్రత్తగా వాడుకుంటే తిరిగి జనవరిలో సాగర్ జలాలు విడుదల చేస్తామన్నారు. అప్పటివరకు మంచినీటిని పొదుపుగా వాడుకోక తప్పదన్నారు. ఆయన వెంట డి.ఇ.ఇ.ఎం ఉమామహేశ్వరరావు, ఇ ఇ, డి మల్లికార్జునరావు, ఎ. ఇ శ్రీనివాసరావు. పరిశీలించిన వారిలో వున్నారు.

# చేదోడు నిధులు విడుదల



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి 4 వ విడత జగనన్న చేదోడు కార్యక్రమం కింద వెనుకబడిన తరగతులకు చెందిన టైలర్స్, రజకులు మరియు నాయీ బ్రాహ్మణులకు రాష్ట్ర వ్యాప్తముగా 3 లక్షల 25 వేల 202 మంది లబ్ది దారులకు 325.02 కోట్ల రూపాయల నిధులను నేరుగా లబ్ది దారుల ఖాతాలోకి జమచేసే కార్యక్రమాన్ని కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నుండి ప్రారంభించారు. ఈ కార్యక్రమాని జిల్లా జాయింట్ కలెక్టర్ .ఎ.శ్యామ్ ప్రసాద్, నరసరావుపేట కలెక్టర్ కార్యాలయములోని యస్.ఆర్. శంకరన్ వీడియో కాన్ఫరెన్సు హాలునుండి ప్రత్యక్ష ప్రసారం ను వీక్షించారు. హాజరైన లబ్ది దారులతో మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పది వేల ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం పల్నాడు జిల్లా కు సంబందించి 2023–2024 ఆర్థిక సంవత్సరం నకు గాను 12798 మంది లబ్దిదారులకై 12 కోట్ల 79 లక్షల 80 వేల రూపాయల బారి చెక్కును లబ్ది దారులకు అందచేసారు. అందులో నరసరావుపేట నియోజిక వర్గం నుండి 2550 మంది లబ్ది దారులు, మాచెర్ల నియోజిక వర్గం నుండి 2436 మంది లబ్ది దారులు, పెదకూరపాడు నియోజికవర్గం నుండి 2240 మంది లబ్ది దారులు, గురజాల నియోజిక వర్గం నుండి 1634 మంది చిలకలూరిపేట నుండి 1607 మంది, వినుకొండ నియోజిక వర్గం నుండి 1303 మంది, సత్తెనపల్లి నియోజికవర్గం నుండి 1028 మంది లబ్దిదారులకు నేరుగా వారి వారి బ్యాంక్ అకౌంట్లకు నగదు జమచేయడం జరిగింది. ఈ కార్యక్రమములో వెనుకబడిన తరగతుల శాఖ అధికారులు, లబ్ది దారులు తదితరులు పాల్గొన్నారు.

# సి.ఎం.జగన్న తో మండలం లో 126 కోట్లతో అభివృద్ధి..ఎం.పి.పి



**మాచవరం మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో మాచవరం మండలంలో 126 కోట్లతో అభివృద్ధి చేయడం జరిగిందని ఎంపీపీ అంబులమ్మ లక్ష్మారెడ్డి అన్నారు. మండలంలో మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరములు మండల సర్వ సభ్య సాధారణ సమావేశం గురువారం ఎంపీపీ దారం అంబులమ్మ లక్ష్మారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు కూడా మండలంలో గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి , ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు తో ప్రజకు చేరువయ్యే విధంగా కృషి చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. జడ్పిటిసి జై శివ యాదవ్ మాట్లాడుతూ మండలంలోని గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు ప్రజల సమస్యలు తెలుసుకొని మండల ప్రజాప్రతినిదిలు అందరం కలిసి ప్రజల అభివృద్ధికి తోడ్పడుతున్నామని ఆయన అన్నారు. ఎలక్ట్రికల్ ఏఈ మస్తానావును రైతులు కరెంటు పొలాలకు సంబంధించిన మీటర్ల వద్ద సకాలంలో అందించాలని అడిగారు. సర్పంచ్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తురకపాలెం సర్పంచ్ షేక్ అల్లాబక్ష మాట్లాడుతూ ఆకరాజు పల్లి మేజర్ కాలువల ద్వారా త్రాగునీరు వేమవరం వరకు విడుదల చేయాలని సమావేశంలో అడిగారు. ఎంపీపీ చొరవ తీసుకొని ఎన్ఎస్పి అధికారులతో మాట్లాడి త్రాగునీరు యామారం వరకు కాలువ ద్వారా అందే విధంగా చూస్తామని ఆయన అన్నారు. కస్తూర్బా గాంధీ పాఠశాలలో గోరుముద్ద పథకం సక్రంగా అమలు చేస్తున్నారు లేదో చూడాలని విద్యాశాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ వార్డెన్ కూడా సమావేశానికి రావాలని సూచించారు. రానున్న సంవత్సరంలో మండలంలో జరగబోయే అభివృద్ధి కార్యక్రమాలు గురించి చర్చించడం జరిగింది అన్నారు. పశు వైద్యం గురించి వేమవరం పశువైద్యాధికారి సత్యనారాయణ రెడ్డి వివరించారు. వైయస్సార్ క్రాంతి పథకం ఉపాధి హామీ తదితర వివిధ శాఖల అధికారులు తమ శాఖల గురించి వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు చింతపల్లి నన్నే, చల్లగుండ లక్ష్మయ్య స్వామి పిడుగురాళ్ల మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ వంకాయల రమేష్, మండల కో ఆప్షన్ మెంబర్ షేక్ మహమ్మద్ జానీ, ఎంపీడీవో,యు.బి వరప్రసాద్, ఈ ఓ ఆర్ డి డి వెంగలరావు, మండల సూపరిడెంట్ ప్రసాద్, మండల స్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మాచవరం లో డి.సి.సి.బి బ్యాంకుకు స్థలం మంజూరు చేయండి



**మాచవరం మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన మాచవరం గ్రామంలో జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు డి.సి.సి.బి. నిర్మించుకొనడానికి 10 సెంట్లు స్థలమును మంజూరు చేయమని కోరుచూ మాచవరం తాసిల్దార్ కార్యాలయంలో మెమోరాండం ఇవ్వటం జరిగిందనిపి.ఏ.సి.ఎస్. గోపి అన్నారు. మండలంలో బ్యాంకు లేక లబ్ధిదారులు ఇబ్బంది పడుతున్న దృష్ట్యా ప్రభుత్వం మండలానికి బ్యాంక్ మంజూరు చేయడం జరిగిందని ఆయన అన్నారు.డిసిసిబి డైరెక్టర్ వెలిశెల అనీల్ కుమార్ , ఆవుల నరసింహారెడ్డి, తదితరులు ఉన్నారు.

## రేపు కారంపూడి అంకాళమ్మ అమ్మవారికి కుటుంబసభ్యులతో కలిసి పట్టువస్త్రాలు సమర్పించనున్న పిన్నెల్లి సోదరులు



**కారంపూడి, మేజర్ న్యూస్:** రేపు సాయంత్రం ఆరు గంటలకు పల్నాటి ప్రజల ఆరాధ్య దైవం కారంపూడి వీర్లఅంకాళమ్మ తల్లికి దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మాచర్ల ఎమ్మెల్యే పల్నాడు జిల్లా అభివృద్ధి కమిటి చైర్మన్ పిన్నెల్లి. రామకృష్ణరెడ్డి, అయన సోదరుడు రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి, యువజన విభాగం పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాల జోనల్ ఇంచార్జి పిన్నెల్లి. వెంకటరామిరెడ్డి లు కుటుంబసమేతంగా పాల్గొని అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారని వైఎస్ఆర్సీపీ నాయకులు పాతూరి. రామిరెడ్డి గురువారం మీడియాకు తెలిపారు. దేవినవరాత్రి ఉత్సవాలలో భాగంగా పల్నాటి వీర్లఅంకాళమ్మ తల్లికి ప్రతి యేటా ఈ కార్యక్రమం నిర్వహించడం అనవయితీ అని పల్నాటి ప్రజలు రైతులు సుభిక్షంగా ఉండాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అయన తెలిపారు. అంకాళమ్మ గుడిలో కార్యక్రమం అనంతరం వాసవికన్యాకాపరమేశ్వరి గుడి, చెన్నైకేశవస్వామి గుడి, షిరిడిసాయిబాబా దేవాలయం, పోలేరమ్మతల్లి దేవాలయం, వినుకొండ రోడ్డులో నూతనంగా నిర్మిస్తున్న గంగమ్మతల్లి దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజాకార్యక్రమంలో పాల్గొంటారని వారు తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఆరు గంటలకు పిన్నెల్లి కుటుంబసభ్యులు కారంపూడి చేరుకొని అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారని ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు జి. బి. ఆర్ హాస్పిటల్ అధినేత డాక్టర్ సుధీర్ భార్గవ్ రెడ్డి కూడా కుటుంబసమేతంగా పాల్గొంటారని ఈ కార్యక్రమన్ని వైఎస్ఆర్సీపీ నాయకులు ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమన్ని విజయవంతం చేయాలని అయన

## నూతన వధూవరులను ఆశీర్వదించిన జ్ఞానేశ్వర ఫౌండేషన్ జాన్ సైదా...



**చిలకలూరిపేట రూరల్, మేజర్ న్యూస్:** మండలంలోని కమ్మవారిపాలెం గ్రామంలో గురువారం జరిగిన నలమాల సుబ్బారావు సోదరుడు సురేష్ కుమార్ వివాహానికి జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్ సైదా హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. దళిత బహుజనులకు జ్ఞానేశ్వర ఫౌండేషన్ అండగా ఉంటుందని ఈ సందర్భంగా జాన్ సైదా అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు ఈ కార్యక్రమంలో 15 వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు,పోతవరం సర్పంచ్ షేక్ అబ్దుల్ భాష, తదితరులు పాల్గొన్నారు.

# లీగల్ ములాఖత్ రోజుకు మూడుసార్లు ఇవ్వాలి

## చంద్రబాబు న్యాయవాదుల పిటిషన్



**గుంటూరు, మేజర్ న్యూస్** సెంట్రల్ జైలులో ములాఖత్‌లు పెంచాలని తెదేపా అధినేత చంద్రబాబు తరపు న్యాయవాదులు విజయవాడలోని ఏసీబీ కోర్టును కోరారు. ఈ మేరకు పిటిషన్ దాఖలు చేశారు. లీగల్ ములాఖత్ రోజుకు మూడు సార్లు ఇవ్వాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. పిటిషన్లపై చంద్రబాబుతో మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ములాఖత్ ఇవ్వకుండా జైలు అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని న్యాయవాదులు పిటిషన్‌లో పేర్కొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలకు నూతన అభివృద్ధి కమిటీ



**సత్తెనపల్లి,మేజర్ న్యూస్:** పట్టణంలోని ఏరియా ప్రభుత్వ ఆస్పత్రికి నూతన అభివృద్ధి కమిటిని నియమించారు. అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణను మరోసారి కొనసాగించారు. నూతన కమిటీ సభ్యుడుగా షేక్ అల్ కరీం ఎంపికయ్యారు. రామకృష్ణ మాట్లాడుతూ మా మీద నమ్మకం ఉంచి మరోసారి నియమించినందుకు శక్తివంచన లేకుండా హాస్పటల్ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. మంత్రి అంబటికి రామకృష్ణ, కరీంలు ధన్యవాదాలు తెలిపారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ లక్ష్మణరావు, ఆర్.ఎం.ఓ శోభారాణి, గైనకాలజిస్ట్ సుజాతలు నూతన సభ్యులను ఘనంగా సత్కరించారు.

# విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన నాగమ్మ

- జీవితాంతం చదువుల ఒడిలోనే
- 25 ఏళ్ళపాటు ఉపాధ్యాయురాలిగా చేస్తూనే సేవకు ప్రాధాన్యత
- ఉద్యోగ విరమణ అనంతరం గ్రామంలో విద్యార్థులకు ఉచిత ట్యూషన్ లో తనదైన పాత్ర
- ఆమె బాటలో మనుమరాండ్లు,మనుమండ్లు







తెనాలిరూరల్,మేజర్ న్యూస్: రూరల్ మండలం కొలకలూరు గ్రామానికి చెందిన కొలకలూరు రాఘవులు నాగరత్నమ్మలకు ఏకైక కుమార్తెగా 1938వ సంవత్సరం కొలకలూరు గ్రామంలో సునందమ్మ అలియాస్ నాగమ్మ జన్మించింది.గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాల(బిఎఫ్ఎస్)లో విద్యనభ్యసించి,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్నత చదువులు చదివి దుగ్గిరాలలో టీచర్ గా శిక్షణ పొందారు.అదే గ్రామానికి చెందిన కోడూరు వెంకయ్య నాగరత్నమ్మల పెద్ద కోడలిగా జోసఫ్ ను వివాహమాడింది. ఈమె 1973వ సంవత్సరంలో మొదటిగా తెనాలికి సమీపాన ఉన్న పేపర్రు గ్రామంలో ఉపాధ్యాయురాలిగా చేరి అనంతరం పెదపూడి గ్రామాలలో ఉపాధ్యాయురాలిగా పని చేసింది.ఆనాటి నుంచి ఉద్యోగ విరమణ వరకు చదువుల ఒడిలోనే ఉంటూ ఏంతోమంది విద్యార్థులు జీవితాల్లో వెలుగులు నింపిన మహా మనిషి కోడూరు నాగమ్మ.ఈమె ఇద్దరు కుమారులకు,నలుగురు కుమార్తెలకు జన్మనిచ్చింది.వీరిలో పెద్ద కుమారుడు విజయ్ కుమార్ వ్యాయామోపాధ్యాయుడిగా,రెండవ కుమారుడు సుదర్శన్ ఏపి ట్రాన్స్ కో డిఈఈగా పని చేస్తున్నారు.ఇద్దరు కుమార్తెలు సుశీల,స్వర్ణకుమారి పలు శాఖల్లో ప్రభుత్వ ఉద్యోగాలు, ఇద్దరు కుమార్తెలు గృహిణిలుగా ఉన్నారు. ఈమెకు 14 మంది మనుమరాళ్లు,నలుగురు మనుమండ్లు ఉన్నారు.

## నాగమ్మ బాటలో మనుమరాండ్లు,మనుమండ్లు...

అమ్మమ్మ నాగమ్మను స్ఫూర్తిగా తీసుకున్న పెద్ద కుమార్తె చొప్పర హన్నామణి కుమార్తె ప్రీతి పిజియోథెరపీగా విద్యనభ్యసించి డాక్టర్ గా పలు వైద్యశాలల్లో పని చేసి ఏంతోమంది పేదలకు వైద్యాన్ని అందించి ప్రస్తుత కొలకలూరు గ్రామ సర్పంచ్ గా పని చేస్తున్నారు.మూడవ కుమార్తె చొప్పర రత్నకుమారి కుమార్తె శైలజ,ఆల్ గ్రీన్ ఫీల్డ్స్ సంస్థను స్థాపించి ఆ సంస్థ ద్వారా హైదరాబాద్ లో ఏంతోమంది విద్యార్థులకు ఉచిత విద్యానందిస్తూ అంతేకాకుండా ఆల్ గ్రీన్ ఫీల్డ్స్ కమిటీ ద్వారా కొలకలూరు గ్రామంలో మొక్కలు నాటించారు.కరోనా మొదటి వేవ్,రెండవ వేవ్‌లో గ్రామంలోనే కాకుండా పరిసర గ్రామాల్లో సామాజిక బాధ్యతగా కులాలకతీతంగా నిత్యావసర సరుకులు,అన్నదానాలు చేశారు. అదేవిధంగా దళితవాడలో విద్యార్థుని, విద్యార్థులకు ఉచిత ట్యూషన్ ఏర్పాటు చేసి విద్యానందిచారు.మనుమడు కమల్ హైదరాబాద్ లో కీ సొల్యూట్స్ సంస్థను స్థాపించి ఎంతో మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తు గ్రామంలో సేవ చేస్తున్న తన కుటుంబ సభ్యులకు చేదోడు వాదోడుగా ఉంటున్నాడు. మిగిలిన మనుమరాండ్లు, మనుమండ్లు ఆయా వృత్తులలో ఎంతోకొంత పేద ప్రజలకు సేవ చేస్తూనే వస్తున్నారు.

## భర్త జోసెఫ్ దేశానికి సైనికుడిగా సేవ

భర్త కోడూరు జోసెఫ్ దేశానికి సైనికుడిగా పని చేశారు.దేశానికి ఇతర దేశాలకు జరిగిన పలు యుద్ధాల్లో పాల్గొన్నారు. 1973వ సంవత్సరంలో ఉపాధ్యాయురాలి గా చేరిన ఏడాదికే 1974లో భర్తను కోల్పోయిన ఎలాంటి నిరాశ చెందకుండా ఒక ప్రక్కన తన ఆరుగురు పిల్లల ఎదుగుదలకు తోడ్పాటునిస్తూ మరోప్రక్క తన వృత్తియైన ఉపాధ్యాతురాలిగా పని చేస్తూ తన వృత్తిలో తండ్రి,బాబాయ్,భర్త ఇచ్చిన సేవా స్ఫూర్తిని కనపరుస్తూ విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపింది. అంతేకాకుండా మనుమరాలు డోగిపర్తి శైలజ గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత ట్యూషన్ లో 86 ఏళ్ల వయసులో కూడా గొప్ప టీచర్ గా పని చేసింది.

## నాగమ్మ తండ్రి,బాబాయ్ గ్రామానికి

## పలు వృత్తలలో ఆదర్శం....

నాగమ్మ తండ్రి కొలకలూరు రాఘవులు గ్రామంలో మొదటిగా ఇటుకల తయారీ,చేపలు పట్టే మావులు తయారీని గ్రామానికి పరిచయం చేసి దాని ద్వారా చాలామందికి వృత్తిని అలవాటు చేసి శిక్షణ ఇచ్చి ఎంతోమందికి ఆసరాగా నిలిచారు.నాగమ్మ బాబాయ్ థామస్ తప్పేట కొడుతూ ఎంతోమందికి శిక్షణ ఇచ్చి చర్మకారిగా పని చేస్తూ గేదెలు చర్మాన్ని నుంచి మృదంగాలకు,తబలాలకు అవసరమైన పట్టెలు తయారీ చేసి మద్రాసు, తిరుపతి రవాణా చేయగా అక్కడ నుంచి వేరే ఇతర దేశాలకు ఎగుమతి చేసేవారు.


ఆదరణ కూడిక



కీ.శే. శ్రీమతి కోడూరు సునందమ్మ గారు

మాతృమూర్తిగా మంచిని నేర్పించి, మమతలు పంచి, ఉపాధ్యాయురాలిగా
ఎందరో విద్యార్థులకు భవిత చూపిన కల్పవల్లియై, విశ్వాసిగా దేవుని
పాదముల చెంత జీవితాన్ని గడిపి, మార్గదర్శకురాలిగా,
ప్రేమ మూర్తిగా తన కుటుంబాన్ని ఉన్నతముగా తీర్చిదిద్దిన
మా తల్లి గారు.. కీ.శే. శ్రీమతి కోడూరు సునందమ్మ గారు
ది.10-10-2023 మంగళవారం ప్రభువు నందు నిద్రించారు
ది.20-10-2023 శుక్రవారం ఉదయం గం.10-00లకు తెనాలి మండలం
కొలకలూరు గ్రామములో మా స్వగృహము నందు ఏర్పాటు చేసిన
"ఆదరణ కూడిక"కు మిమ్ములను ప్రభువు పేరిట ప్రేమతో
ఆహ్వానిస్తున్నాము...

ఇట్లు : కుటుంబ సభ్యులు
సెల్ : 7989598669, 9951015837

## తాడేపల్లిలో ఆరోగ్య సురక్ష కార్యక్రమం



తాడేపల్లి మేజర్ న్యూస్ : తాడేపల్లి పట్టణంలోని సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు గురువారం నవోదయ కాలనీ సచివాలయంనకు సంబంధించిన "జగనన్న ఆరోగ్య సురక్ష" కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో తాడేపల్లి పట్టణ జె.సి.ఎస్. కన్వీనర్ ఈదులమూడి డేవిడ్ రాజు పాల్గొనీ ముందుగా దివంగత నేత డాక్టర్" వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వైద్యం నిమిత్తం వచ్చిన రోగులకు ఉచిత మందులు కిట్టు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు బిక్కిరెడ్డి శివారెడ్డి . శ్రీనివాసరావు, వైద్యాధికారి డాక్టర్" కిరణ్ కుమార్. ఆరోగ్య మిత్ర సూర్యనారాయణ. తాడేపల్లి పట్టణ ఎస్సీ, ఎస్టీ, బీసీ, సెల్ అధ్యక్షులు ముదిగొండ. ప్రకాష్ బాల సాని అనిల్. బత్తుల దాసు. సచివాలయం సంకురు అశోక్. తదితరులు పాల్గొన్నారు.

## పేదవాని ఆరోగ్య రక్షణ కోసం జగనన్న ఆరోగ్య సురక్ష వరం



**పొన్నూరు ఎంపీపీ భవనం పద్మలీల**

పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్ : పేదల ఆరోగ్య రక్షణ కోసం జగనన్న ఆరోగ్య సురక్ష వరం లాంటిదని పొన్నూరు ఎంపీపీ భవనం అన్నారు. పొన్నూరు మండలం పచ్చలతాటిపర్రు గ్రామంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ఎంపీడీవో ఏ శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. సభలో ఎంపీపీ పద్మలీల మాట్లాడుతూ వైద్య సేవలను ప్రజల ముంగిటకు తీసుకు వెళ్ళటానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వినూత్నంగా జగనన్న ఆరోగ్య సురక్ష పథకంలో అమలు చేసి కొనసాగిస్తున్నారని చెప్పారు. ఈ ఉచిత వైద్య సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ వైద్య ఆరోగ్య శిబిరంలో రోగులకు డాక్టర్ హుస్సేన్, డాక్టర్ శాంతి, డాక్టర్ శ్యామల గౌరీ సంధ్య, డాక్టర్ నాగ సింధూర, ఆప్తమాలజిస్ట్ రత్నకుమారి వైద్య ఆరోగ్య సిబ్బంది ల్యాబ్ టెస్టులు, వైద్య పరీక్షలు నిర్వహించారు. 310 మందికి వైద్య సేవలు, కంటి పరీక్షలు చేశారు. ఉచితంగా మందులు, కళ్ళజోళ్లను ఎంపీపీ పద్మలీల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు తహసిల్దార్ ఎస్ కేదార్నాథ్ శ్రీకాంత్, వైసీపీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పెరికల కృష్ణమోహన్, వైసీపీ మండల అధ్యక్షుడు రుద్రపాటి ఆదిశేషు, సర్పంచులు ,ఎంపీటీసీలు వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హోటల్లో యువతితో కానిస్టేబుల్... పోలీసులకు పట్టించిన భార్య

గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: అతనొక పోలీస్ కానిస్టేబుల్. నల్లపాడు పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ ఇటీవల ఎస్ టి ఎఫ్ కు బదిలీపై వెళ్ళాడు. భార్యను కాదని మరొక మహిళతో గుట్టు చప్పుడు కాకుండా వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నాడు. అసలు ఇంటికి వెళ్లడ%శీ% మానేశాడు. ఈ విషయం అతని భార్యకు ఆగ్రహాన్ని తెప్పించింది. భర్త వేరే మహిళతో ఎక్కడ ఉంటున్నాడో అని ఆరా తీసింది. మాటు వేసి రెడ్ హ్యాండెడ్ గా పోలీసులకు పట్టించింది. ఎస్ టి ఎఫ్ లో పనిచేస్తున్న కత్తి శీను అనే కానిస్టేబుల్ ఇన్నర్ రింగ్ రోడ్ ఫేస్-1 ఓయో హోటల్లో ఓ మహిళతో ఉన్నట్లు అతని భార్యకి తెలిసింది. ఆమె గురువారం కుటుంబ సభ్యులతో కలిసి హోటల్లోని అతని రూమ్ వద్దకు వచ్చింది. ఈ విషయాన్ని నల్లపాడు పోలీసులకు ఫోన్ ద్వారా చెప్పింది. విషయం తెలిసిన వెంటనే పోలీసులు హోటల్ వద్దకు వెళ్లి అతని అదుపులోకి తీసుకొని స్టేషన్ కు తరలించారు. గత కొంతకాలంగా భార్యాభర్తల మధ్య విభేదాలు ఉండటంతో అతను ఆమెకు దూరంగా ఉంటున్నట్లు సమాచారం. నలుగురికి ఆదర్శంగా ఉండవలసిన కానిస్టేబుల్ ఇలా రెడ్ హ్యాండెడ్ గా దొరకటంతో ఈ విషయం పోలీసుతో పాటు అన్ని వర్గాల్లో చర్చ నియాంశమైంది. సంఘటనపై సిఐ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జత్యా నాయక్ తెలిపారు.

# సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి జగన్

### పొన్నూరు నియోజకవర్గ మసీదుల ప్రచార కమిటీ ప్రతినిధి షేక్ నాజర్



పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్ : మాజీ ముఖ్య మంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి అడుగు జాడల్లో పయనిస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టి కొనసాగిస్తున్నారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పొన్నూరు నియోజకవర్గ మసీదుల ప్రచార కమిటీ ప్రతినిధి షేక్ నాజర్ అన్నారు. పెదకాకాని మండలం తక్కెలపాడు, ఉప్పలపాడు గ్రామాల్లో గురువారం "హమ్ సబ్ జగన్ కే సాద్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా నాజర్ మాట్లాడుతూ ముస్లింలకు మేలు చేసిన ఘనత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి, ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమే దక్కుతుందన్నారు . ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ అమలు చేసి ఎంతో మంది జీవితాల్లో వెలుగులు నింపిన ముఖ్యమంత్రిగా రాజశేఖర్ రెడ్డి చిరస్థాయిగా నిలిచారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తండ్రి ఆశయాన్ని కొనసాగిస్తూ ముస్లింల అభివృద్ధికి, మసీదులు ఇమాముల సంక్షేమానికి విశేషంగా కృషి చేస్తున్నారు. రానున్న కాలంలో కూడా ముస్లింల సంక్షేమం జగనన్నతోనే సాధ్యమ వుతుందన్నారు. గత పాలకులు ముస్లింలను ఓటు బ్యాంకుగా చూశారే తప్ప చేసింది ఏమీ లేదన్నారు. ఈ సందర్భంగా మసీదుల్లో ఇమాములకు, సరిగ్గా గౌరవ వేతనం అందుతుందా..? లేదా.? అనే విషయాలను అడిగి తెలుసు కున్నారు. ముస్లింల సంక్షేమానికి, మసీదుల సంక్షేమా నికి తీసుకోవల సిన చర్యలను గుర్తించి పరిష్కరించే విధంగా చేయడమే "హమ్ సబ్ జగన్ కె సాద్"లి కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. అనంతరం మసీదుల కమిటీ సభ్యులకు అందరికీ సంబంధించిన కరపత్రా లను పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో మసీదుల కమిటీ ప్రెసి డెంట్లు, మెంబర్లు, ప్రజలు తది తరులు పాల్గొన్నారు.

# కష్టపడితే ఉన్నత శిఖరాలను అధిరోహించ వచ్చు : సీఐ ఆనంద బాబు



తుళ్లూరు మేజర్ న్యూస్ : కష్టపడితే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చు అని తుళ్లూరు సీ ఐ ఆనంద బాబు విద్యార్థిని విద్యార్థులు సూచించారు గురువారం గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ స్వచ్ఛంద సంస్థ సిస్టర్ లతా ఆధ్వర్యంలో తుళ్లూరు మండలంలోని దొండపాడు, అబ్బరాజుపాలెం గ్రామాలకు చెందిన టువంటి బాల బాలికలకు ఎక్స్పోజర్ విజిట్ ను ఏర్పాటు చేశారు బాల బాలికలకు స్థానిక తుళ్లూ రు పోలీస్ స్టేషన్ కు తీసుకు వెళ్ళారు పోలీసులు పనితీరు వారి యొక్క బాధ్యతల గురించి సిఐ ఎం. ఆనందరావు బాల బాలికలకు వివరించారు అలాగే అందరూ కష్టపడి చదువుకోవాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలియ జేశారు. బాల బాలికలకు నేటి సమాజంలో చదువు ఒక్కటే గొప్ప ఆయుధమని తెలియజేశారు. తరువాత బాలలందరూ కూడా గుంటూరులోని డిస్టిక్ కోర్టును సందర్శించడం జరిగింది. ఇలాంటి కార్యక్రమాల ద్వారా బాలలకు పోలీస్ స్టేషన్ల, కోర్టుల గురించి వాటి యొక్క పనితీరు గురించి అవగాహన కలుగుతుందని పలువురు అధికా రులు, న్యాయవాదులు గుడ్ షెఫర్డ్ కాన్వెంట్స్ స్వచ్ఛంద సంస్థను ప్రశంసించారు.

# రూ 6.50 కోట్లతో మురుగు కాలువలు మరమ్మతుల నిర్వహణ పనులు

### రేపల్లె డ్రైనేజ్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటరత్నం



పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్ : రేపల్లె డ్రైనేజ్ డివిజన్ పరిధిలో మురుగు కాలువల మరమ్మ త్తులు, నిర్వహణ పనుల్లో భాగంగా మురుగు కాలువల్లో తూటికాడ, గుర్రపు డెక్క తొలగింపు, కాలువల మట్టి పనులు, ఇనుప గేట్లు మరమ్మతులు వంటి పనులు 6.50 కోట్ల రూపాయలతో వివిధ 72 పనులు ప్రారం భించినట్లు రేపల్లె డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. వెంకటరత్నం తెలిపారు. గురువారం పొన్నూరు డ్రైనేజ్ సబ్ డివిజన్ లో అధికారుల తో సమీక్ష సమావేశం ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా రేపల్లె డ్రైనేజ్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటరత్నం మాట్లాడుతూ డ్రైనేజ్ డివిజన్ పరిధిలో ఆపరేషన్ అండ్ మెయింటినెన్స్ నిధులు తో ప్రారంభించిన పనులు ఇప్పటివరకు 70 శాతం పూర్తయ్యాయని చెప్పారు. అలాగే పొన్నూరు, తెనాలి డ్రైనేజీ సబ్ డివిజన్ పరిధిలో 24 పనులు 44 లక్షలతో జరుగుతున్నాయని తెలిపారు. ఈ పనులు జనవరిలోగా పూర్తి చేయాలని కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశామని చెప్పారు. పొన్నూరు డ్రైనేజీ సబ్ డివిజన్ డి ఈ ఐ ధనలక్ష్మి మాట్లాడుతూ పొన్నూరు సబ్ డివిజన్ పరిధిలో రూ 34 లక్షలతో డ్రైనేజీ మరమ్మతులు, తూటి కాడ గుర్రపు డెక్క తొలగింపు పనులు జరుగుతున్నాయని చెప్పారు. ఈ సమావేశంలో పొన్నూరు డ్రైనేజీ డి ఈ ధనలక్ష్మి, ఏఈలు ఫణి బాబు, వెంకటేశ్వరరావు, పాండురంగారావు, కాంట్రాక్టర్ రాజా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అందరికీ ఆరోగ్యం జగనన్న ఆరోగ్య సురక్షా లక్ష్యం

**ఇంచార్జ్ కత్తెర సురేష్ కుమార్**



తుళ్లూరు మేజర్ న్యూస్ : తుళ్లూరు మండలం మందడం గ్రామంలో గురువారంజగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది ముఖ్య అతిధిగా తాడికొండ నియోజకవర్గం సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ అన్ని వర్గాలకు సముచిత న్యాయం చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని చెప్పారు కులం మతం ప్రాంతాలకు అతీతంగా అందరికీ సంక్షేమ ఇవ్వటమే కాకుండా వారి బాగోగులు చూస్తున్నారని తెలిపారు నాడు పాదయాత్రలో చేసిన వాగ్దానాల కు అనుగుణంగా చెప్పిన వాటిని కాకుండా చెప్పని వాటిని కూడా ఆయన అమలు చేశారని చెప్పారు జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ఏడు రకాల పరీక్షలు నిర్వహించి 105 రకాల మందులు నెలకు సరిపడా అందజేస్తున్నారని తెలియజేశారు ఇటువంటి ముఖ్యమంత్రి దేశంలోనే ఎవరు లేరని అన్నారు రాష్ట్రం లో జరుగుతున్న సంక్షేమం గురించి దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతుందన్నారు అదేవిధంగా విద్య వైద్యం వ్యవసాయం తదితర విషయాలపై దృష్టి సారించి ఎవరికి ఏం కావాలో వాటిని అందిస్తున్నారని చెప్పారు పుట్టబోయే బిడ్డ దగ్గర నుండి వృద్ధుల వరకు సంక్షేమాన్ని అందిస్తున్నారని తెలి యజేశారు రానున్న ఎన్నికల్లో తిరిగి జగన్ మోహన్ రెడ్డిని ఆయన అభ్యర్థుల ను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు ఆ గెలుపుతోనే రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి జరుగుతుందని తెలియ జేశారు ఈ సందర్భంగా లబ్ధిదా రులకు మందులు పంపిణీ చేసి కళ్ళజోళ్ళు అందజేశారు ఈకార్యక్ర మంలో తాసిల్దార్ కే కళ్యాణి వైసిపి సీనియర్ నేత శృంగారపాటి సందీప్ పార్టీ నేతలు కొప్పుల శేషగిరిరావు ఆలూరి సురేష్ కోలేటి అనిల్ ఆలూరి శ్రీను బేతపూడి ప్రభాకర్ రావు పిల్లి జోజి ఇంకా పలువురు నాయకులు అధికారులు పాల్గొన్నారు

APPSC, TSPSC DSC, SI of Police గ్రామ సచివాలయ ఉద్యోగాలు

# జనరల్ సైన్స్ బయాలజీ

**వ్యాధులు**

- సక్రమంగా పనిచేసే శరీర విధులను తాత్కాలికంగా గాని శాశ్వతంగా గాని కల్లోలపరిచే పరిస్థితిని 'వ్యాధి' అంటారు. వ్యాధులు రెండు రకాలు. 1) సంక్రమణ వ్యాధులు (2) అసంక్రమణ వ్యాధులు (3) అంటువ్యాధులు (4) సాంక్రమిక వ్యాధులు.

1. **సంక్రమణ వ్యాధులు:** ఒకవ్యక్తి నుండి మరొకవ్యక్తికి వ్యాపించే వ్యాధులను సంక్రమణ వ్యాధులు అంటారు.
   ఉదా. : మలేరియా, బోదకాలు, టైఫాయిడ్
2. **అసంక్రమణ వ్యాధులు :** ఒక వ్యక్తి నుండి ఇతరులకు వ్యాపించని వ్యాధులను 'అసంక్రమణ వ్యాధులు అంటారు.
   ఉదా. : జన్యురుగ్మతలు, మూత్రపిండ సమస్యలు.
3. **అంటువ్యాధులు :** ఒక వ్యక్తి లేదా జంతువు నుండి మరొకరికి లేదా ఉపరితలం నుండి ఒక వ్యక్తికి వ్యాపించే వ్యాధిని అంటువ్యాధి అంటారు. ఇవి బాక్టీరియా, వైరస్, పరాన్నజీవుల ద్వారా సంక్రమిస్తాయి.
   ఉదా : కలరా, క్షయ, ఆటలమ్మ

- అస్వస్థతకు గురైన వ్యక్తి నుండి సూక్ష్మజీవులను అతిథేయిలోనికి ప్రవేశింపజేసే జీవులను 'వాహకాలు' అంటారు.
- వేర్వేరు జాతులకు చెందిన రెండు జీవుల మధ్య సహవాసం ఏర్పడినపుడు అందులో ఒక జీవి రెండోదానికి నష్టం కలిగిస్తూ తాను లాభం పొందుతూ జీవిస్తుంది. లాభం పొందని జీవిని పరాన్నజీవి అంటారు. పరాన్నజీవికి ఆహారం, ఆశ్రయం అందించే జీవిని అతిథేయి అంటారు. వ్యాధికారక జీవులు శరీరంలో ప్రవేశించినది మొదలు వ్యాధి లక్షణాలు కనిపించేంతవరకు ఉండే కాలాన్ని పొదిగేకాలం అంటారు. మానవునికి బాక్టీరియాలు, వైరస్‌లు వివిధరకాల పరాన్నజీవులు అనేక వ్యాధులు కలిగిస్తాయి.

**బాక్టీరియా వ్యాధులు**

1. **కలరా :** ఇది 'విబ్రియోకలరా' అనే బాక్టీరియా వల్ల సంక్రమిస్తుంది. ఈగలు, దోమలు, కలుషిత ఆహారం, నీరు, మలం వ్యాధి వాహకాలుగా పని చేస్తాయి. వాంతులు, నీళ్ళ విరేచనాలు, కండరాల నొప్పులు వ్యాధి లక్షణాలుగా ఉంటాయి.
2. **కుష్టు :** ఇది 'మైక్రో బాక్టీరియా లెప్రె' అనే బాక్టీరియా వల్ల సంక్రమిస్తుంది. ఈ వ్యాధిని 'హన్‌సన్' వ్యాధి అని కూడా అంటారు. వ్యాధి సోకిన వ్యక్తులతో దీర్ఘకాలికంగా సన్నిహితంగా ఉండటం వల్ల ఈ వ్యాధి సంక్రమిస్తుంది.
   - ప్రారంభదశలో అలసట, ఆకలి తగ్గడం, తలనొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయి. తదుపరి నల్లని మచ్చలు ఏర్పడతాయి. చర్మంపై మచ్చలు రావడం, పుండ్లు, స్పర్శ లేకపోవడం ఈ వ్యాధిలో ప్రధాన లక్షణాలు.
   - ఈ వ్యాధిని 'ఫ్లోరోసెంట్ లెప్రసీ యాంటీబాడీ ఎబ్ జాస్టన్' పరిక్ష ద్వారా నిర్ధారిస్తారు.
3. **క్షయ :** ఇది 'మైకో బాక్టీరియం ట్యుబర్‌క్యులోసిస్' అను బాక్టీరియం వల్ల సంక్రమిస్తుంది. గాలి, ఈగలు వ్యాధి వాహకాలుగా పనిచేస్తాయి.
   - సాయంత్రం సమయంలో శ్లేష్మంతో కూడిన దగ్గు, అలసట, బరువు తగ్గడం, దగ్గినపుడు తెమడ రావటం ఈ వ్యాధి లక్షణం.
   - ఈ వ్యాధి నిర్ధారణకు 'మాంటెక్స్' పరీక్ష నిర్వహిస్తారు. బిసిజి టీకా తీసుకోవడం ద్వారా ఈ వ్యాధిని నివారించవచ్చు.
4. **డిఫ్తీరియా:** 'కార్ని బాక్టీరియం డిఫ్తీరియా' అను బాక్టీరియం వల్ల ఈ వ్యాధి సంక్రమిస్తుంది. దీనిని వంగుడు వ్యాధి అని కూడా అందురు.
   - ప్రత్యక్ష స్పర్శ, కలుషిత ఆహారం, బాక్టీరియా సోకిన శ్వాసనాళం నుండి వచ్చే తుంపరలు ఈ వ్యాధి వాహకాలు.
   - జ్వరం, వాంతులు, గొంతులో గాయం, శ్వాస తీసుకోవటంలో ఇబ్బంది ఈ వ్యాధి లక్షణాలు.
   - ఈ వ్యాధి నిర్ధారణకు 'షీక్ టెస్ట్' నిర్వహిస్తారు. డిపిటి టీకా తీసుకోవటం ద్వారా నిరోధించవచ్చు.
5. **కోరింతదగ్గు :** ఇది 'హీమోఫిల్లస్ పెర్టుసిస్' అను బాక్టీరియం వల్ల కలుగుతుంది. తుమ్మినప్పుడు, దగ్గినపుడు బాక్టీరియా గాలిలోనికి వ్యాపిస్తుంది.
   - చలి, పొడిదగ్గు, ఎగశ్వాస ఈ వ్యాధి లక్షణాలు. దగ్గు ఎక్కువగా వస్తూ చివరలో 'ఉఫ్' అను శబ్దం రావటం వల్ల దీన్ని ఊపింగ్ కాఫ్ అని అంటారు.
6. **టైఫాయిడ్ :** ఇది 'సాల్మొనెల్లా టైఫే' అను బాక్టీరియం వల్ల సంక్రమిస్తుంది. దీనిని 'ఎంటరిక్ జ్వరం' అని కూడా అంటారు.
   - ఈగలు, కలుషిత ఆహారం, కలుషిత నీరు, వ్యాధి వాహకాలుగా పనిచేస్తాయి. విడువని జ్వరంతో శరీరం ప్రభావితమౌతుంది.
   - ఈ వ్యాధి నిర్ధారణకు 'వైడల్ టెస్ట్'ను నిర్వహిస్తారు. ఇవేకాక న్యుమోనియా, ధనుర్వాతం, బొటులిజం తదితర వ్యాధులు బాక్టీరియాల వల్ల కలుగుతాయి.

**వైరస్ వ్యాధులు**

1. **తట్టు :** ఇది 'పారామిక్సో వైరస్' వల్ల సంక్రమిస్తుంది. ఈ వ్యాధిని మరియొక పేరుతో 'రుబియోల' అంటారు.
   - దగ్గు, జ్వరం, జలుబు, కళ్ళు ఎరుపెక్కి నీరు కారడం ఈ వ్యాధి లక్షణాలు.
   - ఎమ్ఎమ్ఆర్ టీకా తీసుకోవడం ద్వారా ఈ వ్యాధిని నివారించవచ్చు.
2. **ఆటలమ్మ :** ఇది 'వెరిసెల్లా జోస్టర్' అను వైరస్ వల్ల సంక్రమిస్తుంది. ఇది పదేళ్ళలోపు పిల్లల్లో సాధారణంగా కనిపించే అంటువ్యాధి.
3. **గవదబిళ్ళలు :** ఇది 'మిక్సోవైరస్ పెరోటైడిస్' అను వైరస్ వల్ల సంక్రమిస్తుంది. చెవి భాగంలో ఉండే లాలాజల గ్రంథి అయిన పెరోటెడ్ గ్రంధి వాపునకు గురై నొప్పిగా ఉంటుంది. ఆహారం మింగడం కష్టమౌతుంది.
4. **కామెర్లు :** ఇది 'హెపటైటెస్' అనువైరస్ వల్ల సంక్రమిస్తుంది. చర్మం, మూత్రం, కంటిలోని తెల్లనిగుడ్డు పసుపుపచ్చగా మారతాయి. కలుషితమైన సిరంజిలు, రక్తమార్పిడి వల్ల ఈ వ్యాధి సోకుతుంది.
5. **డెంగ్యూ:** ఇది ఫ్లావి వైరస్ వల్ల సంభవిస్తుంది. ఈ వైరస్ వల్ల రక్తఫలకికల సంఖ్య గణనీయంగా తగ్గుతుంది. తీవ్రజ్వరం, ఒంటినొప్పులు, చర్మంపై దద్దురులు, చిగుళ్ళ నుండి రక్తం కారడం ఈ వ్యాధి లక్షణం
6. **మెదడువాపు :** ఇది అర్బోవైరస్ వల్ల కలుగుతుంది. ఇది 12 సంవత్సరాల పిల్లలలోపు, ముసలివారిలో పందుల ద్వారా వ్యాపిస్తుంది. దీనివల్ల మెదడు వాచి ఫిట్స్, కోమా కలుగుతాయి. జె.ఇ. వాక్సిన్ ద్వారా ఈ వ్యాధిని నివారించవచ్చు.

## వ్యాధులు-రకాలు-లక్షణాలు



**పరాన్నజీవులు-వ్యాధులు**

1. **అమీబియాసిస్ :** ఇది 'ఎంటమీబా హిస్టాలిటికా' అను ప్రోటోజోవన్ పరాన్నజీవి వలన సంక్రమిస్తుంది. కలుషిత ఆహారం, నీటివల్ల ఈ వ్యాధి సంక్రమిస్తుంది. ఈగలు, బొద్దింకలు యాంత్రిక వాహకాలుగా పనిచేస్తాయి. అమీబిక్ విరేచనాలు కలుగుతాయి.
2. **మలేరియా:** ఇది 'ప్లాస్మోడియం' అను పరాన్నజీవి వల్ల సంక్రమిస్తుంది. రెండు అతిథేయిలలో తన జీవిత చక్రాన్ని పూర్తి చేస్తుంది. ప్రాథమిక అతిధేయి ఆడఎనాఫిలస్ దోమ. ద్వితీయ అతిధేయి మానవుడు. చలిజ్వరం,తలనొప్పి, ఒళ్ళు నొప్పులు రోగ లక్షణాలు.
3. **ఆస్కోరియాసిస్ :** ఆస్కారిస్ లుంబ్రికాయిడిస్ అను ప్లాటిహెల్మింథీస్ పరాన్నజీవి వల్ల ఈ వ్యాధి సంక్రమిస్తుంది. పచ్చి కూరగాయలతో పాటు పరిపక్వమైన అండాలు (ఆస్కారిస్) దేహంలోనికి ప్రవేశించడం వల్ల ఈ వ్యాధి సోకుతుంది. ఊపిరి తిత్తుల్లో చేరిన లార్వా వల్ల న్యూమోనియా వ్యాధి సంక్రమిస్తుంది.
4. **బోదకాలు (ఫైలేరియాసిస్) :** ఉచరేరియా బాంక్రోఫ్టి అను పరాన్నజీవి వల్ల ఇది సంక్రమిస్తుంది. ఆడ క్యూలెక్స్ దోమ కాటువల్ల ఇది ఒకరినుండి మరొకరికి వ్యాపిస్తుంది. శోషరస నాళాలు, శోషరస గ్రంధుల వాపు ఈ వ్యాధిలో గమనించవచ్చు.
   - కాళ్ళు, చేతులు, ముష్కగోణి (స్కోటమ్), స్తనం, ముంజేయి, కొన్ని భాగాలు విపరీతంగా లావవుతాయి.

| వ్యాధులు | దినోత్సవాలు |
|---|---|
| కుష్టు | జనవరి 30 |
| క్షయ | మార్చి 24 |
| మలేరియా | ఏప్రిల్ 24 |
| హెపటైటిస్ | జులై 28 |
| న్యూమోనియా | నవంబరు 12 |

5. **టీనియాసిస్:** టీనియా సోలియం (బద్దెపురుగు) ద్వారా ఈ వ్యాధి సంక్రమిస్తుంది. ఇది పంది మాంసం ద్వారా మానవునిలోనికి ప్రవేశించును. దీనిద్వారా అలసట, బలహీనత, జ్వరం కలుగుతాయి.
6. **లెప్టోస్పైరోసిస్ :** లెప్టోస్పైరా అను బాక్టీరియం వల్ల ఈ వ్యాధి కలుగుతుంది. వ్యాధి సోకిన జంతువుల యొక్క మూత్రం ద్వారా పొడి శీతోష్ణస్థితి పరిస్థితులలో ఇది వ్యాపిస్తుంది. కాలేయం, మూత్రపిండాలు దెబ్బ తింటాయి.



ఏవీ సుధాకర్
స్కూల్ అసిస్టెంట్
ZPHS, లింగంపల్లి.

# జగనన్న సివిల్స్ ప్రోత్సాహక పథకం

**ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరో కొత్త పథకానికి శ్రీకారం చుట్టారు. జగనన్న సివిల్స్ ప్రోత్సాహకం పేరుతో ఈ నూతన పథకం అమల్లోకి తెచ్చారు. సివిల్స్ పరీక్షల్లో ప్రిలిమ్స్‌లో అర్హత సాధించిన అభ్యర్థులకు మెయిన్స్ ప్రిపేర్ అయ్యేందుకు లక్ష రూపాయలు, మెయిన్స్ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులు ఇంటర్వ్యూకు అవసరమైన కోచింగ్‌కోసం 50వేల ఆర్థికసాయం అందిస్తారు. దీని వివరాలు తెలుసుకుందాం....**




జగనన్న సివిల్స్ ప్రోత్సాహక పథకం ప్రవేశపెడుతూ విధివిధానాలతో జీవో ఎంఎస్ 58ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే సివిల్స్ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే అభ్యర్థులకు ఈ పథకం వర్తిస్తుంది. సివిల్స్ పరీక్షల్లో ప్రిలిమ్స్‌లో అర్హత సాధించిన అభ్యర్థులకు మెయిన్స్ పరీక్షలకు ప్రిపేర్ అయ్యేందుకు లక్ష రూపాయల ఆర్థిక సాయం అందించనుంది ప్రభుత్వం. ఇక మెయిన్స్ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులు ఇంటర్వ్యూలకు అవసరమైన కోచింగ్, ఇతర అవసరాల కోసం 50 వేల ఆర్థిక సాయం అందిస్తారు. పథకానికి ఎలాంటి అర్హతలుండాలనే దానిపై జీవోలో కొన్ని మార్గదర్శకాలు జారీ చేసింది. ఆర్థికంగా వెనుకబడిన, ఈబీసీ వర్గాలకు పథకం వర్తిస్తుందని ప్రభుత్వం పేర్కొంది.

**పథకం పొందేందుకు అర్హతలు ..**

- సివిల్స్ పరీక్షలు క్వాలిఫై అయిన వారికి పథకం వర్తిస్తుంది.
- అభ్యర్థుల కుటుంబాల వార్షిక ఆదాయపరిమితి 8 లక్షలకు మించకూడదు.
- అభ్యర్థుల కుటుంబాలకు 10 ఎకరాలలోపు మాగాణి లేదా 25 ఎకరాల లోపు మెట్ట భూమి మాత్రమే ఉండాలి.
- కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగులు ఉండకూడదు.
- జగనన్న సివిల్స్ ప్రోత్సాహం పథకం లబ్ధి పొందడానికి అభ్యర్థులు తాము సివిల్స్ ప్రిలిమ్స్,మెయిన్స్‌లో అర్హత సాధించినట్లు రుజువు చూపించాలి.
- సివిల్స్ ఫలితాలు విడుదలైన 15రోజుల్లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

# శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో శ్రీ రాజరాజేశ్వరీ దేవి అలంకరణ



గుంటూరు కల్చరల్, మేజర్ న్యూస్: స్థానిక ఆర్.అగ్రహారంలో ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానములో శ్రీ దేవీ నవరాత్రులను పురస్కరించు కుని జరుగుతున్న మహోత్సవాలలో భక్తులు విశేషంగా పాల్గొని అమ్మవారిని దర్శించుకుంటు న్నారు. 5వ రోజు గురువారం శ్రీ రాజరాజేశ్వరీ దేవిగా అమ్మవా రిని అలంకరించారు. అమ్మవారి పాద సేవకులు టిఎల్వి వీరాంజనేయులు, నేరెళ్ల వెంకట హరి ప్రసాద్ రావు పర్యవేక్షణలో ఉత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.నూట రెండేళ్ల ఆలయ చరిత్రలో పాద సేవకుల నేతృత్వంలో తొట్టతొలిసారిగా సువర్ణ భరిత వజ్రములతో శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి మూలవిరాట్ తోపాటు ఉత్సవ విగ్రహానికి విజయవాడకు చెందిన బి.ఎన్.ఆర్ గోల్డ్ అండ్ డైమండ్స్ వారి సౌజన్యంతో అమ్మవారి అలంకరణ భక్తులను విశేషంగా అబ్బురపరిచింది. ప్రత్యేక పూజల్లో పాల్గొన్న అతిథులను నిర్వాహకులు సముచిత రీతిన సత్కరించి, వేద పండితుల వేద ఆశీర్వచనం అనంతరం తీర్థ ప్రసాదాలను అందజేస్తున్నారు.నిత్యం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరిస్తున్నాయి.సందర్శకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా క్యూ లైన్ల ఏర్పాట్లు బాగున్నాయని భక్తులు ప్రశంసిస్తున్నారు. అమ్మవారి పాద సేవక బృందం గుడిపాటి భాస్కర్,మద్దాళి సుధాకర్, తూనుగుంట్ల నాగేశ్వరరావు,మద్దాళి కామేశ్వరరావు తదితరులు పాల్గొని భక్తులకు సేవలందిస్తున్నారు.

# ప్రజారోగ్యానికి భరోసా-జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం



వినుకొండ మేజర్ న్యూస్ : ప్రజారోగ్యానికి భరోసా-జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా వినుకొండ నియోజకవర్గం ఈపూరు మండలం ఈపూరు సచివాలంలోని హెల్త్ సెంటర్ల పరిధిలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి వినుకొండ శాసనసభ్యులు శ్రీ బొల్లా బ్రహ్మనాయుడు గారు ముఖ్య అతిథిగా పాల్గొని హెల్త్ క్యాంపులను ప్రారంభించారు. ఈపూరు మండలం ఈపూరు గ్రామం లో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం లో ముఖ్య అతిథిగా లివినుకొండ శాసనసభ్యులు శ్రీ బొల్లా బ్రహ్మనాయుడు గారులి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు శ్రీ బొల్లా బ్రహ్మనాయుడు గారు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామాన్ని, ప్రతి ఇంటిని జల్లెడ పట్టి, ప్రతి ఒక్కరికి ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రాథమిక వైద్య పరీక్షల ద్వారా అనారోగ్య సమస్యల్ని గుర్తించి వారికి ఉచితంగా వైద్యం, మందులు అందించడంతో పాటు సలహాలు సూచనలు కూడా ఇవ్వడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం అని అన్నారు. అలాగే అధికారులతో పాటు సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వాలంటీర్లు ప్రతి ఒక్కరూ జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. మనం ప్రభుత్వం నుండి ఎన్నో సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక సాయం చేసినా కూడా ఆరోగ్యం విషయాల్లో చిన్న కుటుంబాలు మెరుగైన వైద్యం చేయించుకోలేక పోతున్నాయని, అలాంటి వారికి జగనన్న ఆరోగ్య సురక్ష చాలా మంచి కార్యక్రమని తెలిపారు. చాలా మందికి ఏ ఆరోగ్య సమస్యకు ఎవరి వద్దకు వెళ్ళాలో తెలియదు. అలాంటి వారిని గుర్తించి, వారికి అవసరమైన సహాయం ప్రభుత్వం నుంచి అందేవిధంగా చూడాలని అధికారులకు సూచించారు. ఖచ్చితంగా మనమంతా కలిసికట్టుగా పనిచేసి ప్రజలందరికీ కూడా మరింత ఉపయోగపడేలా ఉంటుందని, జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలందరి ఆరోగ్యానికి రక్షగా ఉండబోతుందని భావిస్తూ ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్ళాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# బాధ్యతతో పనిచేస్తే ఉద్యోగులకు సమాజంలో గుర్తింపు




గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఉద్యోగులు తమ ఉద్యోగ బాధ్యతలు రొటీన్ గా నిర్వహిస్తున్నారని, మానవతదృక్కోణంలో కూడా ఆలోచించి సమాజంలోని పేదలకు ఇతోధిక సహాయాన్ని అందించే ప్రక్రియలో కూడా పాల్గొనాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక కమీషనర్ కేంద్ర వస్తువులు, సేవా పన్ను, గుంటూరు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బాక్స్ అఫ్ కైండ్ నెస్ ను జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి , జీఎస్టీ కమీషనర్ సాధు నరసింహా రెడ్డి తో కలిసి ప్రారంభించారు. బాక్స్ అఫ్ కైండ్ నెస్ కార్యక్రమం ద్వారా సేకరించిన పాత, ఉపయోగించని వస్తువులు అనగా, పాత బొమ్మలు, పుస్తకాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, బట్టలు, ఇతర పునర్వినియోగ వస్తువులు అనాథాశ్రమాలు, వృద్ధాశ్రమాలు ఇతర నిరుపేద వ్యక్తుల మధ్య పున:పంపిణీ చేయబడుతుంది. బాక్స్ అఫ్ కైండ్ నెస్ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ స్వచ్చంధంగా డొనేట్ చేయడం జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో జీఎస్టీ కమీషనర్ సాధు నరసింహా రెడ్డి మాట్లాడుతూ భారత ప్రభుత్వం మేరీ లైఫ్ మేరా స్వచ్ షెహర్ క్యాంపెన్ ను ప్రారంభించిన నేపధ్యంలో అందుకు ప్రేరితులై (రెడ్యూజ్, రీయూజ్, రీసైకిల్) కేంద్రాల ఏర్పాటు ద్వారా పునర్వినియోగ వస్తువుల సేకరణ చేపట్టడం జరుగుతున్నదని తెలిపారు. అలాగే ఈ కార్యక్రమం ద్వారా పర్యావరణ పరిరక్షణపై కూడా అవగాహన కలుగుతుందన్నారు. ఈ కేంద్రాల ద్వారా సేకరించిన వస్తువులను అక్టోబర్ చివరి వారంలో పంపిణీ చేయబడుతుందని తెలిపారు. జిల్లా అభివృద్ధికి జిల్లా కలెక్టర్ శ్రమిస్తున్నారని, ఇందుకు ఉదాహరణగా అతి తక్కువ సమయంలో రాజధాని ప్రాంతంలో 50 వేల మంది నిరుపే దలకు ఇంటి జాగాలు, పట్టాలు అం దించి శంఖుస్థాపన కార్యక్రమాలు కూడా ప్రారంభించారని కొనియాడారు. అతి త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా శాఖలో పనిచేస్తున్న సుమారు వెయ్యి మంది సిబ్బందితో బ్లడ్ డొనేషన్ క్యాంపును రెడ్ క్రాస్ వారి ఆద్వర్యంలో ఏర్పాటు చేయుటకు ప్రణాళికను రూపొందిస్తున్నట్లు తెలిపారు. తాను స్వచ్ఛంధంగా అవయవ దానానికి నమోదు కూడా చేయడం జరిగిందని తెలుపుతూ, సిబ్బందిని కూడా స్వచ్ఛంధ అవయవ దానానికి ప్రేరణ కల్పిస్తున్నట్లు తెలిపారు. సామాజిక కార్యక్రమాలతో పాటు పాలనాపరమైన అంశాలలో కూడా జిల్లా యంత్రాంగానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ బాక్స్ అఫ్ కైండ్ నెస్ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఇటీవల కాలంలో ఉద్యోగులు తమ ఉద్యోగ బాధ్యతలు రొటీన్ గా నిర్వహిస్తున్నారని, మానవతదృక్కోణంలో కూడా ఆలోచించి సమాజంలోని పేదలకు ఇతోధిక సహాయాన్ని అందించే ప్రక్రియలో కూడా పాల్గొనవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బాక్స్ అఫ్ కైండ్ నెస్ కార్యక్రమం ద్వారా పర్యావరణ పరిరక్షణపై కూడా అవగాహన కలుగుతుందన్నారు. జీఎస్టీ కమీషనర్ గారు తమ మస్తిష్కంతో కాకుండా హృదయంతో ఆలోచించి ఈ సేవా బృహత్తర కార్యక్రమాన్ని రూపొందించినట్లు జిల్లా కలెక్టర్ కొనియాడారు. బ్లడ్ డొనేషన్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలపడం వారి దయ గల హృదయానికి నిదర్శనం అన్నారు. మనసుతో ఆలోచిస్తే ఇలాంటి గొప్ప కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. రెడ్ క్రాస్ సొసైటీకి జిల్లా కలెక్టర్ చైర్మన్ అయినందున అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. జిల్లాలోని రెండు వేల మంది టీబీ పేషెంట్లకు మందులు సకాలంలో అందిస్తున్నప్పటికి వారు అనారోగ్యం నుంచి కోలుకోలేకపోవడం జరిగిందని, వారు మెడిసిన్ తో పాటు అందుకు తగ్గ ప్రత్యేక ఆహారాన్ని ఆర్థిక కారణాలతో తీసుకోకపోవడమే కారణమని తెలిసినందున వారికి జిల్లా అధికారులు మరియు స్వచ్ఛంధ సంస్థల వారి నుండి నెల నెల ఏడు వేల రూపాయల విలువల గల ఫుడ్ బాస్కెట్లను ఆరు మాసాల పాటు అందించడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా తాను పది మంది టీబీ పేషెంట్లకు ఫుడ్ బాస్కెట్లు అందించినట్లు తెలిపారు. అలాగే హాస్టళ్ళలో మౌళిక వసతులు కల్పించేందుకు ముందుకు వచ్చే దాతల నుండి వస్తువులు సేకరించి హాస్టళ్ళకు సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. కొంత స్వార్ధ స్వభావం వీడనాడితే సమాజంలోని పేదలకు మరింత మెరుగైన సహాయం అందిచగలవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఎస్టీ జాయింట్ కమీషనర్లు రామకృష్ణ యాదవ్ , బి. లక్ష్మీ నారాయణ, ఉపేంద్ర కుమార్ ధృవ్ , గెజిటెడ్ అధికారుల అల్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ గాలి జి. శ్రీనివాస రెడ్డి , అసిస్టెంట్ కమీషనర్లు రవి కుమార్, సీతారామరాజు , పాండురంగా రావు, సిబ్బంది పాల్గొన్నారు.

# భగవంత్ కేసరి థియేటర్ వద్ద చంద్రబాబుకు సంఘీభావం తెలియజేసిన మన్నవ




గుంటూరు, మేజర్ న్యూస్ : ప్రముఖ సినీ నటుడు నందమూరి బాలకృష్ణ నటించిన భగవంత్ కేసరి చిత్రం విడుదల సందర్భంగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి,ఎన్టీఆర్ ట్రస్ట్ డైరెక్టర్,పశ్చిమ నియోజకవర్గ టిడిపి నాయకులు మన్నవ మోహన్ కృష్ణ విద్యానగర్లోని ప్లాటినోస్ థియేటర్లో గురువారం చిత్రాన్ని వీక్షించారు. అనంతరం నారా చంద్రబాబు నాయుడు త్వరగా బయటకి రావాలని మన్నవ మోహన కృష్ణ ఆధ్వర్యంలో థియేటర్ ముందు వందలాది మంది అభిమానులు,టిడిపి నేతలతో "బాబుతో నేను" ప్లకార్డులు పట్టుకొని చంద్రబాబుకి సంఘీభావం తెలియజేసారు. మన్నవ మోహన కృష్ణ ఆధ్వర్యంలో "బాబుతో నేను అంటూ భగవంత్ కేసరి సినిమాతో కూడిన ఫ్లెక్సీలను గుంటూరు నగర వ్యాప్తంగా ఐదు వేల( 5000) ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మన్నవ మోహన కృష్ణ మాట్లాడుతూ భగవంత్ కేసరి సినిమా మంచి కథ,కథనంతో అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించే విధంగా ఉందన్నారు.సూపర్ డూపర్ హిట్ తో బాలయ్య దసరా పర్వదినం ముందే తీసుకువచ్చారన్నారు. అదేవిధంగా చంద్రబాబుకు అనుకూలంగా కోర్టు తీర్పు ఇచ్చి దసరా పర్వదినం అభిమానులను మరింత సంతోషం కలిగిస్తుందని మన్నవ మోహన కృష్ణ ఆశాభావం వ్యక్తం చేశారు.

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శ్రీ చండీదేవి అలంకారం



గుంటూరు కల్చరల్, మేజర్ న్యూస్: స్థానిక గంటలమ్మ చెట్టు వీధిలో వరప్రదాయనిగా భక్తులు కొలుస్తున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో 161వ శ్రీ దేవీ నవరాత్రుల మహోత్సవాలు వైభవంగా జరుగుత ున్నాయి.నవరాత్రులల్లో భాగంగా గురువారం అమ్మవారిని శ్రీ చండీ దేవి అలంకారంలో భక్తులు దర్శించుకున్నారు.ఆలయ అధ్యక్షులు కొత్తూరి వెంకట నరసింహారావు నేతృత్వంలో ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.విశేష సంఖ్యలో భక్తుల విచ్చేసి అమ్మవారిని సేవించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు,నిత్య పూజలు,ప్రత్యేక అభిషేకాలు,చండీ హెూమ కార్యక్రమాలలో భక్తులు పాల్గొన్నారు. నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదములు అందజేశారు. కమిటీ కార్యదర్శి తెల్లాకుల లక్ష్మీ గురు ప్రసాద్, కోశాధికారి పెనుగొండ వెంకట శ్రీనివాసరావు, డోగిపర్తి సుజాత, చీతిరాల వెంకట పుల్లారావు, తెడ్ల అయ్యప్ప,చుండూరు ధనలక్ష్మీ తదితర సభ్యులు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ

ఈపూరు మేజర్ న్యూస్ : పల్నాడు జిల్లా ఈపూరు మండలం కొండాయపాలెం గ్రామంలో ఈరోజు బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ మరియు బాబుతో నేను ప్రోగ్రాములు ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గన్నమనేని వెంకయ్య గారు మరియు గ్రామ పార్టీ అధ్యక్షులు చంద్రరావు గంట ఆంజనేయులు నరసింహారావు నెల్లూరు ఆంజనేయులు మరియు గ్రామ పార్టీ నాయకులందరూ పాల్గొని చంద్రబాబు గారిని వెంటనే రిలీజ్ చేయాలని మరియు రాబోయే కాలంలో తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో కూడా ప్రకటించి ఇంటింటికి తిరిగి ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అంతా అని చెప్పి వివరించడం జరిగింది



# వరిక పుడిసెల ప్రాజెక్టుపై వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి



వినుకొండ మేజర్ న్యూస్: వరిక పుడిసెల ప్రాజెక్టుపై వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి పై మరియు బొల్లాపల్లి మండలంలోని తాగునీటి సమస్యను పరిష్కరించినందుకు నిరసనగా గురువారం పట్టణంలోని శివయ్య స్తూపం సెంటర్లో భారతీయ జనతా పార్టీ వినుకొండ నియోజకవర్గం ఆధ్వర్యంలో నిరసన దీక్షకార్యక్రమం జరిగింది. ఈ దీక్షలో వరిక పొడిసెల ప్రాజెక్టుకు కేంద్రం అనుమతులు ఇచ్చి ఇప్పటికి ఐదు నెలలు గడిచిన గాని వైసిపి ప్రభుత్వం నిధులు మంజూరు చేయకుండా నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుందని పేర్కొన్నారు ఇప్పటికి ఇద్దరు ముఖ్యమంత్రులు శంకుస్థాపన చేశారని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల ముందు వినుకొండ పర్యటన వచ్చిన సందర్భంగా వరికపూడిసెల ప్రాజెక్టును పూర్తి చేసి రైతన్నలను ఆదుకుంటామని చెప్పారు ప్రజలను నమ్మించారు అయితే ఇప్పటికి నాలుగు సంవత్సరాల పైన గడిచిన ఈ ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లు ఉంది కేంద్ర ప్రభుత్వం వైల్డ్ లైన్ పర్మిషన్ ఇచ్చి ఐదు నెలలు గడంన్తున్నా ప్రాజెక్టు నిధులు కేటాయి ంచకుండా మళ్ల శంకుస్థాపన చేయాలని ప్రజలు మరోసారి మోసం చేయడానికి ముందుకు వస్తున్నారు అని పలువురు అన్నారు వెంటనే ఈ ప్రాజెక్టుకు నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు అలాగే బొల్లాపల్లి మండల ంలో కొన్ని గ్రామాల్లో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందన్న ప్రభు త్వం అధికారులు జోక్యం చేసుకొని తాగునీటిలో అందించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు ఈ దీక్షా శిబిరంలో పల్నాడు జిల్లా బిజెపి జనరల్ సెక్రెటరీసెక్రెటరీ మేడం%శీ%జనరల్ సెక్రెటరీ పల్నాడు జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు ఎండ్లూరు వీరయ్య పల్నాడు జిల్లా బిజెపి కార్యదర్శి వడవర్తి సుజాత జిల్లా యువ మోర్చా నాయకులు కల్వకుంట్ల జానుబాబు బొల్లాపల్లి మండలం నాయుడుపాలెం బూత్ కన్వీనర్ బత్తిన చిన్న వెంకటేశ్వర్లు యాదవ్ వేర్లపాడు గ్రామ మూడు భూతుల కన్వీనర్లు పేరు సోముల లింగయ్య కొల్లేటి శ్రీనివాసరావు ధూపాటి ఎర్రకోటయ్య గుమ్మనంపాడు బూత్ కన్వీనర్ విష్ణు నాయక్ శివ నాయక్ సేవలాపురం మండల బిజెపి ప్రెసిడెంట్ పురేటి పేరయ్య సేవలు మండల బిజెపి నాయకులు సూరాబత్తుని సుబ్బారావు ఈపూరు మండల బిజెపి అధ్యక్షులు వేమా కొండలు వినుకొండ పట్టణ బిజెపి అధ్యక్షులు నల్లూరి వీరరాఘవులు ప్రధాన కార్యదర్శి సుధా గణేష్ దేశ లక్ష్మీనారాయణ అంజమ్మ వీరమ్మ అప్పల రాజా దీక్షలో కూర్చున్నారు బిజెపి నిరసన దీక్షకు సంఘీభావం తెలియజేసిన వారు తెలుగుదేశం పార్టీ నాయకులు అడ్వకేట్ నలబోతు రాంకోటేశ్వ రావు జనసేన జిల్లా కార్యదర్శి నిస్సంకర శ్రీనివా సరావు జనసేన నాయకులుకారు పల్లి శ్రీనివాస రావు కారుపల్లి నాసరయ్య గొల్లపల్లి మండల జనసేన అధ్యక్షులు హనుమ నాయక్ ఈపూరు మండల జనసేన అధ్యక్షులు వెంకట నరసయ్య నూజెండ్ల మండలం జనసేన అధ్యక్షుడువేముల వెంకటేశ్వర్లు, శావల్యాపురం మండల జనసేన అధ్యక్షుడు అడపాల అనిల్ కుమార్, యువజనకు జనసేన అధికార ప్రతినిధి అభిమన్య వినుకొండ మండల ఉపాధ్యక్షులు గండికోట మణికంఠ జనసేన నాయకులు రావెళ్ల వెంకటరావు పసుపులేటి రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

# దసరా నవరాత్రుల శ్రీదేవి శరన్నవరాత్రి మహెూత్సవాలు



వినుకొండ మేజర్ న్యూస్: మండలంలోని విఠం రాజుపల్లి గ్రామం వద్ద గల సాయి బృందావనం (చిన్న షిరిడి) శాంతి ఆశ్రమ ట్రస్ట్ ఆధ్వర్యంలో అఖండ జ్యోతి ప్రదాత పూజ్యశ్రీ హిమాలయ గురువు దివ్య ఆశీస్సులతో భారతదేశంలో మునుపెన్నడు జరగని విధంగా రెండవసారి అంగరంగ వైభవంగా ప్రారంభమైన నాలుగవ రోజుకు చేరుకున్నాయి దసరా నవరాత్రుల శ్రీదేవి శరన్నవరాత్రి మహెూత్సవాలు ఉదయం 6 గంటల నుండి గురూజీ చేతుల మీదుగా ప్రారంభమయ్యాయి మొదటగా ఐదవ రోజు ప్రత్యేక అలంకారం శ్రీ లలితా త్రిపుర సుందరి అమ్మవారికి ప్రత్యేక పూజలు మహా చండీ యాగం మరియు అభిషేకాలలో మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని గురూజీ సమక్షంలో శివపార్వతుల నాట్యం, శంబాల నగర్, రుషి మండల, పూజ కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది ప్రతిరోజు మధ్యాహ్నం 3,000 మంది భక్తులకు అన్నసం తర్పణ దిగ్విజయంగా నిర్వహిస్తున్నారు సాయంత్రం సత్సంగం భజన కార్యక్రమాలు అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించి గురువుగారి ఆశీస్సులు పొందారు గురూజీ మాట్లాడుతూ పది రోజులు పాటు జరిగే ఈ కార్యక్రమంలో నాలుగో రోజు అయిన 18 వ తారీఖు బుధవారం నాడు అన్నపూర్ణ దేవి అలంకారం భక్తులు నా కట్టుకుంది ఈ మహెూత్సవములు సర్వలోక కళ్యాణార్థమై జరపబడుతున్నాయి రైతులు వ్యాపారులు కార్మికులు ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని భూగర్భ జలాలు పెరిగి ప్రకృతి పచ్చదనముతో పరవశించాలని భక్తజన సమూహము ఈ మహెూత్సవాలలో పాల్గొని ధన వస్తు సేవల రూపంలో మీ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు పెద్ద ఎత్తున హాజరవుతున్నారని ఈ 9 రోజులపాటు హిమాలయ గురూజీ సహస్త ములతో ఈ పది రోజులపాటు 18 హెూమ గుండములతో మహా చండీయాగం జరుగును విశిష్ట పూజా కార్యక్రమాలు అమ్మవారికి విశేషమైన అలంకారాలు ప్రతిరోజు అన్నప్రసాద వితరణ కలదని అమ్మవార్లు ఊరేగింపు మరి నిమర్జనం కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నట్లు కమిటీ వారు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని శాంతి ఆశ్రమ ట్రస్ట్ సభ్యులు పెండ్యాల. పుల్లారావు, డాక్టర్ ఆనంద్ కుమార్, పెండ్యాల. కాశి, మునిరెడ్డి ,పెండ్యాల. మోహన్ రావు, తాత. రమేష్, పెండ్యాల. సురేష్, కనుగండ్ల. కోటేశ్వరరావు, జెట్టి. శ్రీనివాసరావు, రామడుగు. కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ చలనా నగదు రూ 37.2 కోట్లు దోచే చేశారు - ఐ జి పాలరాజు వెల్లడి



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: ఈ చలానా రూపంలో ప్రభుత్వ ఖజానాకి వెళ్లాల్సిన డబ్బులు దారి మళ్ళించారు. తప్పుడు ఖాతా తెరచి ఏకంగా 32.7 కోట్లు కాజేశారు. ఈ విషయాన్ని గుంటూరు రేంజ్ ఐజి జి.పాల రాజు మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఏపీ ఈ చలాన్ కి సంబంధించి కృష్ణ ఆన్లైన్ సర్వీసెస్ వారు ఫ్రాడ్ చెయ్యటం గుర్తించాం. జూన్ 27 న డేటా ఎవోల్వింగ్ సొల్యూషన్స్ ఒక కొత్త సాఫ్ట్ వేర్ నీ రూపొందించారు. 2018 లో ఈ చలాన్ కి సంబంధించి ఓపెన్ టెండర్ కి గవర్నమెంట్ పిలిచింది. రూ 2 కోట్ల రూపాయలు తో టెండర్ నీ కోట్ చేసాము.డేటా ఏవోల్వింగ్ సొల్యూషన్స్ కోటి తొంబై ఆరు లక్షల రూపాయలతో కోట్ చేశారు, ఒక్క రూపాయితో కృష్ణ సొల్యూషన్స్ వాళ్ళు కోట్ చేశారు. తదనంతరం గవర్నమెంట్ కృష్ణ సొల్యూషన్స్ కీ టెండర్ కేటాయించింది. మొట్టమొదటి సారిగా మే నెలలో తిరుపతి లో కృష్ణ సొల్యూషన్స్ వారు ఈ స్కాం నీ చెయ్యటం గుర్తించాం. రేయ్ జర్ పే పేరు మీద మారు బ్యాంక్ అకౌంట్ నీ రూపొందించి 2018 నుంచి ఆ బ్యాంక్ అకౌంట్ ను వాడుకలోకి తీసుకొని వచ్చి అప్పటినుండి 100 కోట్లకు గాను 62.8 కోట్లను మాత్రమే గవర్నమెంట్ కి లెక్కలు చూపించి దాదాపు 37.2 కోట్లను తారుమారు చేశారు. బినామీ పేర్లతో మొత్తం డబ్బులను ఆస్తుల రూపంలో కొనుగోలు చేశాడు. కొమ్మిరెడ్డి అవినాష్ అనే అనుమానితుడి నుంచి ఆస్తులను అటాచ్ చెయ్యటం జరిగిందని ఐ జి వివరించారు. సమావేశంలో నార్త్ డిఎస్పి రాంబాబు, సిఐలు కోటేశ్వరరావు, శివప్రసాద్ రాంబాబు పాల్గొన్నారు.

# వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి పేద ప్రజలకు మెరుగైన వైద్యం



ఈపూరు మేజర్ న్యూస్: దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి పేద ప్రజలకు మెరుగైన వైద్యం వైసీపీ ప్రభుత్వం అందిస్తుందని వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండల కేంద్రమైన ఈపూరు సచివాలయ పరిధి నందు విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్లో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు హాజరై మాట్లాడుతూ పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించాలని దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి వైద్య సదుపాయాలను అందుబాటులోకి తెచ్చారని ఆ మహానేత తనయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రెండు అడుగులు ముందుకేసి ఆరోగ్యశ్రీ ద్వారా 3,256 చికిత్సలకు ఉచితంగా వైద్యం అందించేందుకు చొరవ తీసుకొని 5 లక్షల వరకు కార్పొరేట్ ఆసుపత్రుల ద్వారా వైద్యం అందించేలా చర్యలు తీసుకున్నారన్నారు. ప్రతి గ్రామంలో ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరికి ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ప్రజలకు ఉచితంగా వైద్యం అందజేసి మందులను కూడా ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అవసరమైన వారికి కార్పొరేట్ ఆసుపత్రులకు రిఫర్ చేసి ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా వైద్య చికిత్సలు కూడా అందించడం జరుగుతుందన్నారు. అనంతరం జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎటువంటి వైద్య సేవలు ప్రజలకు అందిస్తున్నారు ఏ విధమైన వైద్య పరీక్షలు చేస్తున్నారో వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మందుల పంపిణీ పౌష్టికాహార స్టాల్స్ ను ఎమ్మెల్యే పరిశీలించారు. కావున ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధించి శాఖ అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్తి పైరు సంరక్షణపై దృష్టి సారించాలి



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో ప్రతి పైరు సంరక్షణపై రైతులు దృష్టి సాధించాలని మండల వ్యవసాయాధికారి సుబ్రహ్మణ్యం కోరారు. గుంటూరు నగర శివారు బుడంపాడు పంట పొలాలను గురువారం ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో వీఆర్వో కోటేశ్వరావు, నాగ భార్గవి పాల్గొన్నారు.

# బ్యాంకు ద్వారా ప్రజలకు మెరుగైన బ్యాంకింగ్ సేవలు



ఈపూరు మేజర్ న్యూస్: బ్యాంకు ద్వారా ప్రజలకు మెరుగైన బ్యాంకింగ్ సేవలు అందించాలని వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండల కేంద్రమైన ఈపూరు రామాలయం వీధిలో ఉన్న చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకును ప్రధాన రహదారి కారంపూడి రోడ్డు లోని నూతన భవనంలోకి చైతన్య గోదావరి బ్యాంక్ చైర్మన్ కామేశ్వరరావు తో కలిసి వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు చేతులు మీదుగా గురువారం ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ పూర్వకా లం నుండి చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ ఖాతాదారు లకు మెరుగైన సేవలు అందించడం లో ముందు ఉంటుందని,బ్యాంకు ద్వారా ఖాతాదారులకు మరింత మెరుగైన సేవలు అందించాలని బ్యాంకు అధికారులకు సూచించా రు. అలాగే అన్ని రంగాల ప్రజలకు, వారి అవసరాలకు అనుగుణంగా సేవింగ్, కరెంట్ ఖాతాదా రులకు నమ్మకమైన సేవలు అందించాలని,ఈ విషయంలో బ్యాంకర్లు లబ్దిదారుల్లో అవగాహన, నమ్మకాన్ని, ప్రోత్సాహాన్ని అందించేందుకు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. బ్యాంకర్లకు, లబ్దిదారులకు మధ్య సత్సంబంధాలు మెరుగుపడేలా సేవలు అందించాలన్నారు.గ్రామీణ ప్రాంతాలలో పేదలకు వ్యాపారస్తులకు తక్కువ వడ్డీకి రుణాలను అందించి వారి ఆర్థిక అభివృద్ధికి ఎంతగానో బ్యాంకు సేవలు తోడ్పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు సిబ్బంది బ్యాంకు ఖాతాదారులు వైసీపీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గొట్టిపాటి సత్యనారాయణకు పి.హెచ్.డి ప్రధానం



గుంటూరు మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆడిట్ విభాగానికి చెందిన ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిట్ పార్టీ సీనియర్ ఆడిటర్ గొట్టిపాటి సత్యనారాయణకు విద్యవిభాగంలోఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్ డీ పట్టా పొందారు. ప్రభుత్వ ఉద్యోగానికి ముందు సత్యనారాయణ గుంటూరులోని ఆర్వీఆర్ డీఎడ్ కళాశాల ప్రిన్సిపాల్గా పనిచేశారు.ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుండి "వృత్తిపరమైన నిబద్ధత, సర్వీసులో ఉన్న అధ్యాపకుల ఉద్యోగ ప్రమేయానికి సంబంధించి బోధనా సామర్థ్యాలు" అనే శీర్షికతో ఆయన చేసిన థీసిస్ ను గుంటూరులోని ఎ.ఎల్.కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ఎస్తేర్ సునీల పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఏఎల్ బీఎడ్ కళాశాల ఆవరణలో ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ఎస్తేర్ సునీల మేడమ్ పాల్గొని సత్యనారాయణను సన్మానించారు. కార్యక్రమంలో టీచింగ్, నాన్ టీచింగ్ సభ్యులు పాల్గొని సత్యనారాయణను అభినందించారు. వృత్తిపరమైన నిబద్ధత, బోధనా సామర్థ్యాలు మరియు సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులలో ఉద్యోగ ప్రమేయం మధ్య సంక్లిష్టమైన సంబంధాన్ని అర్థం చేసుకోవడంపై అతని పిహెచ్డి పరిశోధన దృష్టి పెడుతుంది. ఈ సమగ్ర అధ్యయన ఫలితాలు విద్యావేత్తలకు మరియు విధాన నిర్ణేతలకు విలువైన అంతర్దృష్టులను అందిస్తాయని, విద్యారంగం అభివృద్ధికి దోహదం చేస్తాయని భావిస్తున్నారు. ఉద్యోగ ప్రమేయం, బోధనా సామర్థ్యాలు మరియు సర్వీసులో ఉన్న ఉపాధ్యాయుల వృత్తిపరమైన నిబద్ధత మధ్య సంబంధాన్ని అధ్యయనం పరిశోధించింది. ఈ మూడు వేరియబుల్స్ మధ్య సానుకూల, గణనీయమైన సంబంధం ఉందని అధ్యయనంలో వెల్లడైంది.తరువాత బోధనా సామర్థ్యాలు. వృత్తిపరమైన నిబద్ధతను ప్రభావితం చేసే కీలక అంశం ఉద్యోగ ప్రమేయం అని ఇది సూచిస్తుంది. గొట్టిపాటి సత్యనారాయణ తన ఉద్యోగం పట్ల బలమైనని బద్ధతకలిగిన అత్యంత అర్హత మరియు అనుభవజ్ఞుడైన ఆడిటర్ .ఆయనఅంకితభావంగలఉపాధ్యాయుడు,పరిశోధకుడుకూడా, గతంలో ఎంఫిల్ డిగ్రీ కూడా పొందారు. ఆయనకృషికి, అంకిత భావానికిని దర్పనం పీహెచ్డీఅవార్డు. తనకు పీహెచ్ డీ రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ గొట్టిపాటి సత్యనారాయణ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## పెండింగ్ లో ఉన్న 3 డిఏలను వెంటనే ఇవ్వాలి




**ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించాలి**
**ఏపీజీఈఏ గుంటూరు జిల్లా అధ్యక్షులు. చాంద్ బాషలిడిమాండ్**

గుంటూరు, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గుంటూరు జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు చాంద్ బాషా గురువారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు రావలసినటువంటి మూడు డి ఏ బకాయిలను తక్షణమే విడుదల చేసి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు దసరాకానుకగాచెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. నేడు కేంద్ర ప్రభుత్వం కూడా దసరా కానుకగా ఉద్యోగులకు 4% శాతం డి ఏ ని విడుదల చేసిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు రాష్ట్ర ప్రభుత్వం కూడా స్పందించి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న మూడు డిఏ లు చెల్లించాలని జిల్లా అధ్యక్షులు చాంద్ బాషా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చాంద్ బాషా తో పాటు జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి కరిముల్లా షాఖాదరి, నగర శాఖ అధ్యక్షులు వై నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు మురళీ కృష్ణ గారు , నగర శాఖ ఉపాధ్యక్షులు రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 23న విజ్ఞాన్స్ యూనివర్సిటీ 11వ స్నాతకోత్సవం

**ముగ్గురికి గౌరవ డాక్టరేట్లు ప్రధానం**
**1800 పైగా విద్యార్థులకు డిగ్రీలు ప్రధానం**
**ముఖ్య అతిధిగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రాక**



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : అక్టోబర్ 23వ తేదీ సోమవారం విజ్ఞాన్స్ యూనివర్సిటీ 11వ స్నాతకోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ గురువారం తెలిపారు. చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైస్ చాన్సలర్ మాట్లాడుతూ 23న జరిగే 11వ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా సెంట్రల్ ఫైనాన్స్, కార్పొరేట్ అఫైర్స్ మినిస్టర్ నిర్మలా సీతారామన్, గౌరవ అతిథులుగా హైదరాబాద్‌లోని అనంత్ టెక్నాలజీస్ ఫౌండర్ డాక్టర్ సుబ్బారావ్ పావులూరి, హైదరాబాద్‌లోని విమ్‌టా ల్యాబ్స్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ డాక్టర్ ఎస్‌పీ వాసిరెడ్డి, ఇండియన్ చెస్ ప్లేయర్, పద్మశ్రీ, అర్జున అవార్డు గ్రహీత కోనేరు హంపి హాజరవుతున్నారని పేర్కొన్నారు. 1800 మందికి పైగా డిగ్రీలు అందజేత 11వ స్నాతకోత్సవం సందర్భంగా తమ యూనివర్సిటీ 1800 మందికి పైగా విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేయనుందని వైస్ చాన్సలర్ తెలిపారు. 11వ స్నాతకోత్సవం సంద˘ర్భంగా 24 మంది విద్యార్థులకు బ్రాంచ్‌ల వారీగా అత్యుత్తమ ప్రతిభ చూపిన వారికి బంగారు పతకాలు అందజేస్తామన్నారు. వీటితో పాటు బెస్ట్ అవుట్ గోయింగ్ స్టూడెంట్ మెడల్, ఎండోమెంట్ అవార్డులు, బహుముఖ ప్రతిభ కనబరిచిన విద్యార్థికి చైర్మన్ బంగారు పతకం, బెస్ట్ ఎన్ఎస్-ఎస్, ఎన్‌సీసీ, సోషల్ ఎంగేజ్‌మెంట్ అవార్డు, బెస్ట్ లీడర్ మెడల్స్ ఉంటాయన్నారు. వివిధ విభాగాలలో అద్భుత ప్రతిభ చూపిన విద్యార్థులకు కూడా ప్రత్యేక బహుమతులు ఇస్తున్నట్లు తెలిపారు.

**ముగ్గురికి గౌరవ డాక్టరేట్లు**

11 స్నాతకోత్సవాన్ని పురస్కరించుకుని విజ్ఞాన్స్ యూనివర్సిటీ వివిధ రంగాలలో వారు అందించిన సేవలు, కృషికు గాను ముగ్గురు ప్రముఖులకు గౌరవ డాక్టరేట్‌లను ప్రధానం చేయనుందని తెలిపారు. హైదరాబాద్‌లోని అనంత్ టెక్నాలజీస్ ఫౌండర్ డాక్టర్ సుబ్బారావ్ పావులూరి, హైదరాబాద్‌లోని విమ్‌టా ల్యాబ్స్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ డాక్టర్ ఎస్‌పీ వాసిరెడ్డి, హైదరాబాద్‌లోని ఇండియన్ చెస్ ప్లేయర్, పద్మశ్రీ, అర్జున అవార్డు గ్రహీత కోనేరు హంపిలు గౌరవ డాక్టరేట్‌లు అందుకోనున్నారు. 23 న జరిగే స్నాతకోత్సవ కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లావు రత్తయ్య, వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొంటారని పేర్కొన్నారు.

# ఔట్సోర్సింగ్ కార్మికులకు ఈఎస్ఐ కార్డులు అందజేత

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : నగర పాలక సంస్థ లో విధులు నిర్వహిస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికులకు గురువారం నగర మేయర్ క్యాంపు కార్యాలయంలో ఈఎస్ఐ కార్డులు అందజేశారు. ఈ సంవత్సరం ఆగస్టు నెల 23 24 25 తేదీలలో ఔట్సోర్సింగ్ కార్పొరేషన్ సిబ్బందితో నగర పాలక సంస్థలో ఔట్సోర్సింగ్ కార్మికుల ఈఎస్ఐ కార్డులో నమోదైన కార్మికులు వారి కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులను ఈఎస్ఐ పోర్టల్ లో అప్డేట్ చేసుకొనుటకు మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడి ఆదేశాల మేరకు మూడు రోజుల పాటు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపులో కార్మికులందరూ వారి వారి కుటుంబ సభ్యులతో పాటు వచ్చి వారి ఆధార్ కార్డులను అప్డేట్ చేసుకోవడం జరిగింది. అయితే ఈ క్యాంపుకు వచ్చిన కార్మికులు కొంతమంది ఇంత వరకు మాకు ఈఎస్ఐ కార్డులు లేవని ఇవ్వలేదని మేయర్ దృష్టికి తీసుకురాగా మేయర్ ఆ కార్మికులకి ఈఎస్ఐ కార్డు వలన జరిగే మేలును వారికి వివరించి వారికి అవగాహన కల్పించి వెంటనే ఔట్సోర్సింగ్ కార్పొరేషన్ సిబ్బందితో మాట్లాడి వారికి ఈఎస్ఐ కార్డులు మంజూరు చేయవలసిందిగా ఆదేశించడం జరిగింది. ఈ మేరకు కార్డులు లేని కార్మికులందరూ ఆ క్యాంపులో క్రొత్త కార్డులు కొరకు దరఖాస్తు చేసుకోగా దాదాపు 250 మంది పారిశుద్ధ,ఇంజనీరింగ్,టౌన్ ప్లానింగ్ విభాగాలకు సంబంధించిన కార్మికులకు ఔట్సోర్సింగ్ కార్పొరేషన్ వారు ఈఎస్ఐ కార్డులు మంజూరు చేయడం జరిగింది. ఆ కార్డులను ఈరోజు మేయర్



కార్మికులకు అందజేస్తూ కార్మికులను ఉద్దేశించి ప్రతి ఒక్క కార్మికుడు, కార్మికురాలు ప్రభుత్వం అందించే ఈఎస్ఐ వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు. ప్రతి ఒక్క కార్మికుడు కార్మికురాలు ఆరోగ్యంగా ఉంటేనే నగర ప్రజలకు మెరుగైన సేవలు నగర పాలక సంస్థ ద్వారా అందించగలుగుతామని అందుకు ప్రతి ఒక్క కార్మికుడు కార్మికురాలు ఆరోగ్యంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు న్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ది ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ ఇంజనీరింగ్-టౌన్ ప్లానింగ్ అండ్ శానిటేషన్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు మూడు మధుబాబు, కార్పొరే టర్ అందుగుల సంతోష్, వై.యస్. ఆర్.సి.పి నాయకులు సాదు రాజేష్, బోగిసం ప్రసాద్, యూనియన్ సీట్ లైటింగ్ విభాగం కమిటీ సభ్యుడు లక్ష్మీనారాయణ, కార్మికులు కిషోర్, సుబ్బారావు, సతీష్ పాల్గొన్నారు.

# పేద ప్రజల ఆరోగ్యానికి ఎండలేని కృషి చేస్తున్న సీఎం : కావటి శివనాగ మనోహర్ నాయుడు



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో "జగనన్న ఆరోగ్య సురక్ష" కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి పేద ప్రజల ఆరోగ్య సంరక్షణకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయడు అన్నారు. గురువారం గుంటూరు నగరంలోని నెహ్రు నగర్ 7 వ లైన్ నందు గల నగర పాలక సంస్థ ప్రాథమిక పాటశాల వద్ద ఏర్పాటు చేసిన "జగనన్న ఆరోగ్య సురక్ష" క్యాంపును మేయర్ సందర్శించారు. ఈ సందర్భంగా మేయర్ మ ా ట్ల ా డ ు త ూ ా , ముఖ్యమంత్రి దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సం క్షేమ పధకాలను ప్రవేశ ెట్టి పేద ప్రజల వృద్ధికి కృషి సంక్షేమానికి కృషి చేస్తున్నారని, ముఖ్యంగా విద్య మరియు వైద్య రంగాలలో విప్లవాత్మకైన మార్పులను తెచ్చి,పేద ప్రజలకు సంక్షేమానికి కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అందరూ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో "జగనన్న ఆరోగ్య సురక్ష" క్యాంపులను చేపట్టిందని, నిపుణులైన వైద్యులతో ఈ మెడికల్ క్యాంప్ లు ఏర్పాటు చేయడం జరుగిందన్నారు. ఇందులో భాగంగా నగరంలోని 29 వైయస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రాల వద్ద క్యాంప్ లు జరుగుతున్నాయని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ప్రతి సచివాలయ కార్యదర్శి భాగస్వాములు అవుతారని, వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి పరీక్షల నివేదిక, అవసరమైన మందులతో కిట్ లు అందిస్తామన్నారు. ప్రతి శిబిరంలో జనరల్ మెడిసిన్ స్పెషలిస్ట్, గైనకాలజిస్ట్ తో పాటుగా ఇద్దరు ఎంబిబిఎస్ వైద్యులు అందుబాటులో ఉంటారని తెలిపారు. వైద్య పరీక్షలు చేయించుకొని, అవసరమైతే అందుబాటులోని హాస్పిటల్ ల్లో చేర్చి చికిత్స అందిస్తారని, ఆరోగ్య శ్రీ ద్వారా కూడా ఉచితంగా శస్త్ర చికిత్సలు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా 10,032 సచివాలయాల పరిధిలో క్లినిక్స్ అందుబాటులోకి తెచ్చామని తెలియచేశారు. రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తామని, ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి నయమయ్యే వరకు తోడుగా ఉంటామని స్పష్టం చేశారు. సదరు కార్యక్రమంలో కార్పొరేటర్లు అయిశెట్టి కనకదుర్గ, అందుగుల సంతోష్, వై.యస్.ఆర్.సి.పి నాయకులు సాదు రాజేష్, బోగిసం ప్రసాద్, అయిశెట్టి శ్రీనివవరావు,యడ్లపల్లి చిరంజీవి,సలాం, డాక్టర్లు, ఆశా వర్కర్స్, నగర పాలక సంస్థ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.